నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 06 అక్టోబర్ 2023 | www.navatelangana.com

ఒకే కుటుంబంలో ముగ్గురికి కానిస్టేబుల్ జాబ్..



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు కానిస్టేబుల్స్‌గా ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన సంగు దుర్గయ్య, లక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు సంగు శ్రావణ్ (టీఎస్ఎస్‌పీ) పీసి, సంగు ప్రశాంత్ (ఏఆర్) పీసీ, సంగు సందీప్ (టీఎస్ఎస్‌పీ) పీసీలుగా ఉద్యోగాలు సాధించారు. కూలి పనిచేసి ఎంతో కష్టపడి తమ కుమారులను చదివించగా.. ఒకేసారి ముగ్గురికి ఉద్యోగాలు రావడంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి.

బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని 4వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయ లక్ష్మి రవితో కలసి హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ గురువారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడు తూ.. తెలంగాణ సాంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు ప్రభుత్వం చీరలను పంపిణీ చేస్తున్నదన్నారు. కేసీఆర్ సీఎం అయిన తరువాత తెలంగాణ దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ సునీత, సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బొంగుల రవి,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మహిళలు పాల్గొన్నారు.



ప్రతీ క్రీడా ప్రాంగణానికి కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్

నవతెలంగాణ-పటాన్‌చెరు

గ్రామీణ స్థాయి నుంచి క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రతీ గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారని, ఇందుకు అనుగుణంగా క్రీడాకారుల కోసం రూ.38వేలతో క్రీడా పరికరాలు కొనుగోలు చేసి పంపిణీ చేస్తున్నట్టు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో.. పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని 122 తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలోని మొట్టమొదటి సారిగా ప్రతి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ప్రభుత్వం అందించిన క్రీడా పరికరాల ద్వారా విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకొని క్రీడల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచాలని విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం వ్యాప్తంగా క్రీడానంగం అభివృద్ధి కోసం ఐదు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామన్నారు. దీంతో పాటు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొని క్రీడా కారులకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించడం ద్వారా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



హామీలు నెరవేర్చాకే.. ఓట్లు అడగాలి

నవతెలంగాణ-రాయపోల్

బీఆర్ఎస్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని.. ఆ హామీలను నెరవేర్చిన తర్వాతనే రాబోయే ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం ర్యాలీ నిర్వహించారు. డా.బి.ఆర్.అంబేద్కర్, చాకలి ఐలమ్మ, గాంధీ, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో మాయమాటలు చెప్పి గత ఎన్నికలలో అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కానీ హామీలను అమలు పరచకుండా మూడోసారి అదిరిపోయే మేనిఫెస్టో అంటూ మళ్లీ మోసం చేయడానికి రాబోతున్నదన్నారు. రాయపోల్ సెంట్రల్ బ్యాంక్ వద్ద రైతులు రుణమాఫీ కోసం అవస్థలు పడుతున్నారని బ్యాంక్ అధికారులతో మాట్లాడితే 60శాతం మాత్రమే రుణమాఫీ వచ్చిందని.. మిగతా 40శాతం రుణమాఫీ కాలేదు అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని సుపరిపాలన అందిస్తుందన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ముత్యం రెడ్డిని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తొప్పేట సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు, ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం, మండల అధికార ప్రతినిధి కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తాడ్మాన్నూర్‌లో నలుగురు యువకులు కానిస్టేబుల్స్‌గా ఎంపిక

నవతెలంగాణ-జోగిపేట

బుధవారం వెలువడిన పోలీస్ పరీక్షా ఫలితాల్లో అందోల్ మండలం తడ్మాన్నూర్ గ్రామానికి చెందిన సదానందం, సందీప్, నందు, భానుచందర్ అనే నలుగురు యువకులు కానిస్టేబుల్స్‌గా ఎంపికయ్యారు. దీంతో గ్రామ సర్పంచ్ సంగీత, బీఆర్ఎస్ అందోల్ మండల యువజన విభాగం అధ్యక్షులు అనిల్ రెడ్డిల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ గ్రామం నుంచి నలుగురు యువకులు పోలీస్ కానిస్టేబుల్స్‌గా ఎంపిక కావడం అభినందనీయమన్నారు.

బీఎస్పీ అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముప్పారం ప్రకాశం



నవతెలంగాణ-జోగిపేట

బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) అందోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ముప్పారం ప్రకాశం పేరును ప్రకటించారు. ఇటీవల మొదటి విడతలో 20 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ కో-ఆర్డినేటర్ (మెంబర్ ఆఫ్ పార్లమెంట్) రాంజీ గౌతమ్, రాష్ట్ర అధ్యక్షులు డా" ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్‌లు ప్రకటించిన విషయం విధితమే. కాగా గత కొంతకాలంగా అందోల్ నియోజకవర్గంలో ముప్పారం ప్రకాష్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అందోల్ మండలం డాకూర్ గ్రామానికి చెందిన ఆయన్ను పార్టీ గుర్తించి టికెట్ ఖరారు చేసింది. నియోజకవర్గంలో ప్రజల ఆశీర్వాదం కోసం పర్యటనలు చేస్తున్నారు.



ఆకులు తింటూ నిరసన..

నవతెలంగాణ-జోగిపేట

తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం ఆకులు తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన రాష్ట్రంలోనే అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మధ్యాహ్నం భోజన కార్మికులు సావిత్రి, మరియమ్మ, రత్నమ్మ, పుష్పమ్మ, లక్ష్మి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి మెదక్‌లో..



24.79 లక్షల ఓటర్లు

- పటాన్‌చెరులో అత్యధికంగా 380948
- దుబ్బాకలో అత్యల్పంగా 1,94,664 మంది ఓటర్లు
- మెదక్ జిల్లాలో 14410 మంది...
- సిద్దిపేటలో 8721 మంది మహిళా ఓటర్లు అధికం

ఎన్నికల ప్రక్రియ ఆరంభమైంది. కేంద్ర ఎన్నిక అధికారుల బృందం పర్యటనతో రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఓటర్ల జాబితాల్ని ప్రకటించింది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న పది అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఓటర్ల సంఖ్యను అధికారంగా ప్రకటించారు. మూడు జిల్లాల్లోనూ ఓటర్ల వివరాల్లో పురుషులు, మహిళలు, థర్డ్ జెండర్‌కు సంబంధించిన వివరాల్ని వెల్లడించారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఓటర్ల సంఖ్యను పరిశీలిస్తే అత్యధికంగా పటాన్‌చెరు నియో జకవర్గంలో 380948 మంది ఓటర్లుండగా అత్యల్పంగా దుబ్బాక నియోజ కవర్గంలో 1,94,664 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. మహిళలు, పురుషుల వివరాల్ని పరిశీలిస్తే... సంగారెడ్డి జిల్లాలో మహిళా ఓటర్లు తక్కువగా ఉండగా మెదక్, సిద్దిపేట జిల్లాల్లో మాత్రం మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. మెదక్‌లో పురుషుల కంటే మహిళా ఓట్లు 14410 ఉండగా సిద్దిపేట జిల్లాలో 8721 ఓటర్లు అధికంగా ఉన్నాయి.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

నియోజకవర్గాల వారిగా...

సంగారెడ్డి జిల్లాలో ఐదు నియోజకవర్గాలు న్నాయి. జిల్లా వ్యాప్తంగా 1355958 మంది ఓటర్లున్నారు. వీరిలో మహిళలు 672757 మంది ఉండగా పురుషులు 683076 మంది ఉన్నారు. ఇతరులు సైతం 125 మంది ఓటర్లున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో పురుషులు 196357 మంది, మహిళలు 184514 మంది ఇతరులు 88 మంది కలిపి మొత్తం 380948 మంది ఓటర్లున్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో118265 మంది పురుషులు, 120037 మంది మహిళలు, 34 మంది ఇతరులు కలిపి 238336 మంది ఓటర్లున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో 114570 మంది పురుషులు, 112654 మంది మహిళలు, 8 మంది ఇతరులతో కలిపి 227232 మంది ఉన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో 133312 మంది పురుషులు, 131419 మంది మహిళలు, ఒకరు ఇతరులు కలిపి 264710 మంది ఓటర్లున్నారు. అందోల్ నియోజకవర్గంలో 120572 మంది పురుషులు, 124133 మంది మహిళలు, 5 ఇతరులు కలిపి 244710 మంది ఓటర్లున్నారు. మెదక్ జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో 107587 మంది పురుషులు, 112617 మంది మహిళలు, 7 ఇతరులు కలిపి 220211 మంది ఓటర్లున్నారు. మెదక్ నియోజకవర్గంలో 102340 మంది పురుషులు, 111720 మంది మహిళలు, 4 ఇతరులు కలిపి 214064 మంది ఓటర్లున్నారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్‌లో 131774 మంది పురుషులు, 133855 మంది మహిళలు, 7 ఇతరులు కలిపి 265636 మంది ఓటర్లున్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో 112934 పురుషులు, 115520 మంది మహిళలు, 69 ఇతరులు కలిపి 228523 మంది ఓటర్లున్నారు. దుబ్బాక నియోజకవర్గంలో 95305 మంది పురుషులు, 99359 మంది మహిళలు కలిపి 194664 మంది ఓటర్లున్నారు. సంగారెడ్డి జిల్లాలో 74 మంది ఎన్ఆర్ఐ ఓటర్లున్నారు. అందల్‌లో ఐదుగురు, జహీరాబా ద్‌లో ముగ్గురు, సంగారెడ్డిలో 10 మంది, పటాన్‌చెరులో 56 మంది ఉన్నారు. సర్వీస్ ఓటర్లు కూడా జిల్లా వ్యాప్తంగా 354 మంది ఉన్నారు. పటాన్‌చెరులో 70 మంది, సంగారెడ్డిలో 66 మంది జహీరాబాద్‌లో 103 మంది, అందోల్‌లో 48 మంది, నారాయణఖేడ్‌లో 67 మంది చొప్పున ఓటర్లున్నారు.

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
పటాన్‌చెరు	196357	184514	88	380948
సంగారెడ్డి	118265	120037	34	238336
నారాయణఖేడ్	114570	112654	8	227232
జహీరాబాద్	133312	131419	1	264710
అందోల్	120572	124133	5	244710
మొత్తం	683076	672757	125	1355958
నర్సాపూర్	107587	112617	7	220211
మెదక్	102340	111720	4	214064
మొత్తం	209927	224337	11	434275
గజ్వేల్	131774	133855	7	265636
సిద్దిపేట	112934	115520	69	228523
దుబ్బాక	95305	99359	0	194664
మొత్తం	340013	348734	76	688823

ఓటర్ల జాబితాలపై పార్టీల ఆరా..

ప్రకటించిన ఓటర్ల జాబితాలను ఆయా రాజకీయ పార్టీలు ఆరా తీస్తున్నాయి. ఇప్పటికే అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారులైన ఆర్డీఓలు వివిధ రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ప్రకటించిన ఓటర్ల జాబితాలు కూడా పార్టీలకు అందజేస్తున్నారు. అధికార యంత్రాంగం ఓటర్ల జాబితాలను పోలింగ్ స్టేషన్ల వారిగా సిద్ధం చేశారు. రాజకీ య పార్టీలో కూడా పోలింగ్ కేంద్రం వారిగా ఓటర్ల జాబి తాల ఆధారంగా ఓటర్ల వివరాల్ని సేకరిస్తున్నారు. ఏ కాలనీ లోని ఓటర్లు ఏ పోలింగ్ స్టేషన్లలో ఉన్నాయో పరిశీలి స్తున్నారు. బూత్ స్థాయిలో ఓటర్ల వారిగా జాబితాలను పరిశీలిస్తున్నారు. వచ్చిన జాబితాలో ఇప్పటికీ కొన్ని పేర్ల తప్పులున్నాయని అభ్యంతరాలు వస్తున్నాయి. పోలింగ్ బూత్ ఒక చోట, నివాస ప్రాంతం మరో చోట ఉన్న పరిస్థితిని కూడా చక్కదిద్దేందుకు అవకాశాలను పరిశీలిస్తున్నారు.

ఎవరెన్ని ట్రిక్కులు చేసినా.. బీఆర్ఎస్ దే హ్యాట్రిక్

- కేసీఆర్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ ఐతది..
- మెదక్‌లో గూండాల బ్యాచ్ డబ్బుల సంచులతో దిగారు
- జూటా మాటలు నమ్మితే మోసపోతారు
- వైద్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-మెదక్

కాంగ్రెస్, బీజేపీ ఎన్ని ట్రిక్కులు చేసినా.. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించం హ్యాట్రిక్ కొట్టడం మాత్ర బీఆర్ఎస్ మాత్రమే అని వైద్య ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మెదక్ పట్టణంలో నూతనంగా నిర్మించిన సఖి సెంటర్, జిల్లా గ్రంథాలయ భవనాలకు ప్రారంభోత్సవం, రూ. 180 కోట్లతో మంజూరైన మెడికల్ కళాశాల, మెదక్ పట్టణంలో రూ.70 కోట్ల వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డితో కలిసి కొబ్బరి కాయ కొట్టి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం త్వరలో విడుదల చేయబోతున్న మేనిఫెస్టో చూస్తే.. రాష్ట్రంలోని ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అవుతుందన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్‌లో కర్ఫ్యూలు, కరువులు ఉండేవని, కేసీఆర్ పాలనలో కరువు లేదూ.. కర్ఫ్యూల్ లేదని వ్యాఖ్యానించారు. బతుకుదెరువు కోసం బొంబాయికి, దుబాయ్‌కి వలస పోయిన బతుకులు ఇప్పుడిప్పుడే తెల్లబడుతున్నాయన్నారు. ఆరిపోయే దీపానికి వెలుతురు ఎక్కువ అన్నట్టు కాంగ్రెస్, బీజేపీల కథ ఉందన్నారు. జూటా మాటలతో బట్ట కాల్చి మీదేసే విధంగా బీజేపీ ప్రవర్తిస్తుందని మండిపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రతిపక్ష హోదా కూడా లేదన్నారు. బీఆర్ఎస్ ఎవరికి బీ టీమ్ కాదని తెలంగాణ ప్రజలకు మాత్రమే టీం అన్నారు. 200 ఉన్న పెన్షన్ రూ. 2వేలకు, పేదింటి ఆడపిల్ల పెళ్ళికి కల్యాణలక్ష్మి రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. ఎస్టీలకు10 శాతం రిజర్వేషన్ ఇచ్చి, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మెదక్‌లో రూ.180 కోట్లతో మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకోవడం శుభదినం అని తెలిపారు. మెడికల్ కాలేజ్ తో పాటు మరో రూ. 180 కోట్లతో 450 పడకల పెద్ద ఆసుపత్రి అనుబంధంగా నిర్మించబడుతుందన్నారు.150 మంది డాక్టర్లతో వైద్య సేవలు అందించబడతాయన్నారు. పేదవారికి మంచి మెరుగైన వైద్యం లభిస్తుందని ఇప్పటికే మెదక్ లో ఎంసిహెచ్ హాస్పిటల్ లో మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మెదక్ ఎంసిహెచ్ లో నూటికి 80 శాతం ప్రసవాలు జరుగుతున్నట్లు తెలిపారు. గతంలో మెదక్ పేరుకే జిల్లాగా ఉండేదని, జిల్లా కేంద్రం సంగారెడ్డిలో ఉండేదన్నారు. కానీ ఇప్పుడు మెదక్ జిల్లా కేంద్రంగా ఏర్పడి కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు వచ్చాయని, మెడికల్ కళాశాల సైతం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఒకప్పుడు గతుకుల మెదక్‌ను బతుకుల మెదక్‌గా మార్చింది కేసీఆర్ అని గుర్తుచేశారు. గణపురం ఆయకట్టు పెంచి కాలువలు మరమ్మతులు చేసిన ఒక రెండు పంటలు మెదక్ జిల్లాలో పండుతున్నాయన్నారు. మెదక్ లో కాంగ్రెస్ టిడిపి హయాంలో మంచినీళ్లకు తిప్పలు ఉండేవని, బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికి నల్ల ద్వారా సురక్షితమైన మంచినీరు అందిస్తున్నామంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. మెదక్‌లో గుండాలు డబ్బు సంచులతో వచ్చి తిష్ట వేశారని.. అలాంటి వారిని చూసి ప్రజలు మోసపోవద్దన్నారు. మెదక్ అడబిడ్డ.. పనిచేసే పద్మక్కను గెలిపిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షా, జడ్పీ చైర్‌పర్సన్ హేమలత, వైస్‌చైర్‌పర్సన్ లావణ్యరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ఆదర్శంగా ముదిరాజ్ కన్వెన్షన్ హాల్



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సిద్దిపేటలో అత్యధిక హంగులతో ముదిరాజ్ ఏసీ ఫంక్షన్ కన్వెన్షన్ హాల్‌ను నిర్మించుకున్నామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల పరిధిలోని టీహెచ్ఆర్ నగర్‌లో నిర్మించిన నియోజకవర్గ ముదిరాజ్ ఏసీ ఫంక్షన్ హాల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజులు మురిసేంత గొప్పగా రూ.7కోట్లతో రెండెకరాల స్థలంలో ఏసీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఇంకా భవనంలో కొన్ని వసతుల కోసం ముదిరాజులు అడిగారని దానికోసం మరో రూ.50 లక్షలను మంజూరు చేస్తామన్నారు.మిషన్ భగీరథ, మంచినీళ్ల స్కీంకు సిద్దిపేట నే ఆదర్శంగా నిలిచిందని ఇపుడు ముదిరాజ్ ఏసీ కన్వెన్షన్ హాల్ కూడా అదే సరసన చేరిందన్నారు.సిద్దిపేట పట్టణంలో 8 నుండి 10 ఫంక్షన్ హాల్స్ నిర్మించుకోవడం జరిగిందన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి ఎవరూ వచ్చి సహాయం అడిగినా.. కాదు అనలేదని తోచిన సహాయాన్ని అందించామన్నారు.. ముదిరాజులకు కమ్యూనిటీ హాల్ లేని ఊరు సిద్దిపేట నియోజకవర్గంలో లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో కొత్త సొసైటీ రావాలంటే రెండు మూడు సంవత్సరాలు తిరిగినా పని అయ్యేది కాదని.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ 2000 కొత్త సొసైటీలను ఏర్పాటు చేశారన్నారు. రెండు లక్షల మందికి కొత్తగా సభ్యత్వాలు ఇచ్చారన్నారు. మత్స్యకారులకు 1000 కోట్లు ఇచ్చిన ఒకే ఒక సీఎం కేసీఆర్ అని అన్నారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ.. అత్యాధునిక హంగులతో భవనాన్ని నిర్మించి ఇచ్చారని మనకు ఇంత చక్కటి భవనాన్ని అందించిన హరీష్ అన్నకు మనం రుణపడి ఉండాలన్నారు. ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ మాట్లాడుతూ.. సిద్దిపేట చుట్టూరా కాలేశ్వరం జలాలతో కళకళలాడుతోం దని.. సిద్దిపేట ప్రాంతాన్ని ఫిషరీస్‌లో అభివృద్ధి చేసి సిద్దిపే టలో ఫిషరీస్ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేసే దిశగా మంత్రి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి ,జడ్పీ చైర్మన్ రోజా శర్మ ,సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి, మత్స్యశాఖ సొసైటీ జిల్లా చైర్మన్ తుపాకుల బాల్ రంగం, ముదిరాజ్ ప్రతినిధులు ధర్మ ,జంగిటి కనకరాజు, మిద్దె రవి, మెడికాయల వెంకటేశం, సిద్ధిరాములు ,పిల్లి నారాయణ, ఏదుల నర్సింలు, ముదిరాజ్ సర్పంచులు ఎంపీటీసీలు మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల అడ్డగింత



నవతెలంగాణ-కొండపాక

మండంలోని బందారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు వచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులను పలు పార్టీలకు చెందిన నాయకులతో పాటు గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం, పలుకుల సంఘాల భవనాల ప్రారంభోత్సవాలకు ఎమ్మెల్సీ యాదవరెడ్డితోపాటు పలువురు నాయకులు గురువారం బందారం గ్రామానికి చేరుకున్నారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభించారు. కాగా పంచాయతీ కార్యాలయం ముందు ఉన్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తల తోపాటు ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. వేరే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు వెళ్లకుండా వాహనాలకు అడ్డంగా కూర్చున్నారు. గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అభివృద్ధి కార్యక్రమాలకు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వాపోయారు. నాయకులకు, నిరసన వ్యక్తం చేస్తున్న వారికి మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగి తోపులాట ఏర్పడింది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, సాగునీటి కాలువ నిర్మాణం చేపట్టలేదని ఆరోపించారు. అలాగే గ్రామం మధ్య నుంచి రింగ్ రోడ్ వెళుతున్న ఎలాంటి పరిహారం ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వారిని వచ్చిన నాయకులు సరిదిద్దే ప్రయత్నం చేసినప్పటికీ వినలేదు. ప్రభుత్వానికి టిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాంతో నడుచుకుంటూ వెళ్లి గ్రామంలో గల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభి ంచారు. గ్రామంలో ఇలాంటి అభివృద్ధి జరగలేదని నిలదీస్తే దాడులకు పాల్పడుతున్నారని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బట్ట పరశురాములు ఆరోపించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సంక్షేమ పథకాలన్నీ బీఆర్ఎస్ కార్యకర్తల కేనా.

సంక్షేమ పథకాలు అన్ని బీఆర్ఎస్ కార్యకర్తల కేనానంటూ గ్రామంలో వెలసిన ఫ్లెక్సీ కలకలం లేపింది. మేము మా గ్రామస్తులు కేసిఆర్‌కు ఓటు వేయలేదా.. మా గ్రామంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు ఎందుకు అందడం లేదంటూ నీల సత్యం పేరు మీద ఫ్లెక్సీ వెలిసింది. ప్రారంభోత్సవాలకు రావద్దు అంటూ గో బ్యాక్ అనే నినాదంతో ఫ్లెక్సీ కనబడింది.

మందాపూర్ రైతులకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని మందాపూర్ గ్రామంలో గల సర్వేనెంబర్ 22లో భూమి సాగు చేసుకుంటున్న రైతుల పేర్లను వెంటనే ధరణిలో నమోదు చేసి వారికి న్యాయం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మందాపూర్ నుంచి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వరకు తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం పాదయాత్ర చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన శోభన్ ఈ పాదయాత్రను ప్రారంభించి.. మాట్లాడారు. మందాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 22లో గల భూమిని మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పేదలకు ఎకరా, 25 గుంటలు, 20 గుంటల చొప్పున పంపిణీ చేశారన్నారు. నాటి నుంచి వారు ఆ భూముల్లోనే సాగు చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. అయితే సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూప్రక్షాళన పేరుతో ధరణిలో ఆ రైతుల పేర్లను తొలగించారన్నారు. దీంతో వారికి కనీసం రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు కూడా రావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. సదరు రైతుల పేర్లను ధరణి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అంతేకాకుండా వారికి నూతన పట్టా పాసుపుస్తకాలు అందజేసి ఆదుకోవాలన్నారు. లేని యెడల పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చేవరకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం జిల్లా డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. కాగా ఈ పాదయాత్రలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదవరెడ్డి, జిల్లా అధ్యక్షులు కే రాజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, అమృతమ్మ మరియమ్మ, సువర్ణ, సుశీల, రాములు, అంజయ్య, కమలమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఆశాల ధర్నాతో దద్దరిల్లిన కలెక్టరేట్లు

- సమస్యలు పరిష్కరించకుంటే ప్రగతి భవన్‌ను సైతం ముట్టడిస్తాం
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు
- సిద్దిపేటలో బారీకేడ్‌లను నెట్టేసి.. గేట్లు ఎక్కబోయిన ఆశాలు.. పోలీసులతో వాగ్వివాదం





నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్, సంగారెడ్డి

సమస్యల పరిష్కారాన్ని కోరుతూ జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట గురువారం ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. దీంతో వారి నినాదాలతో కలెక్టరేట్ దద్దరిల్లింది. సిద్దిపేటలో ఆందోళనకారులు బారికేడ్‌లను నెట్టేసి.. గేట్లను ఎక్కబోయారు. దీంతో ఆశాలకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం నెలకొన్నది. సంగారెడ్డిలో ముట్టడికి ముందు పీఎస్ఆర్ గార్డెన్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం ఏఓ పరమేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్దిపేటలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి, సంగారెడ్డిలో సీఐటీ యూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే ప్రగతి భవన్‌ను సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు. మంత్రులను అడగడుగునా అడ్డుకుంటామన్నారు. ఆశా కార్మికులు సమ్మె ప్రారంభి ంచి 11 రోజులవుతున్నా.. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదన్నారు. ఆశా కార్మికులతోని అన్ని రకాల పనులు చేయించుకుంటూ.. వారి సౌకర్యాలు, వేత నాల గురించి రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పక్క రాష్ట్రంలో ఫిక్స్ వేతనం ఇస్తున్న ప్పుడు, తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫిక్స్‌డ్ వేతనం రూ.18,000 ఇవ్వాలని, వారిని రెగ్యులర్ చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.10 లక్షలు కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సిద్దిపేటలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యుడు అముల బాల్‌నర్సయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రవీణ, జిల్లా ఉపాధ్యక్షురాలు రెడ్డబోయిన బాలమణి, భాగ్యలక్ష్మి, యూనియన్ నాయకురాలు చెల్లారపు నీరజ, వరలక్ష్మి, శోభ, రజిత, వాణి, విజయలక్ష్మి లలిత, కవిత, సంతోష, విజయ, యాదమ్మ, సంరక్ష, సంగారెడ్డిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య నాయకులు యాదగిరి, ఆశ వర్కర్ల యూని యన్ నాయకులు వరలక్ష్మి, శారద, జ్యోతి, ప్రమీల, సునీత, సుజాత, రాధిక, విరమణి భూలక్ష్మి, భువనేశ్వరి, రజిత, సుజాత, మల్లీశ్వరి, సునీత తదితరులు పాల్గొన్నారు.

మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా ఈ-పంచాయతీ ఆపరేటర్ యూనియన్ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏడో రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు నవీన్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్‌లో గత 13 ఏండ్ల నుంచి 32 రెండు మంది డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్లు, గత 9 ఏండ్లుగా ఈ-పంచాయతీ ఆపరేటర్స్‌గా 1619 మంది పనిచేస్తున్నారన్నారు. ఇలా ఒకొక్క ఆపరేటర్స్ కనీసం 10 నుండి 12 గ్రామ పంచాయతీల పనిని కంప్యూటర్ ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి.. తమ సేవలను గుర్తించి జూనియర్ అసిస్టెంట్ పే స్కెల్ అమలు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నర్సింలు ఉపాధ్యక్షురాలు సాలిక, ప్రసన్న సంజీవ, వెంకట్రాజీరెడ్డి, లక్ష్మణ్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హెూంగార్డ్ భాగ్యవతిని సత్కరించిన ఎస్పీ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా పోలీసుశాఖలో హెూంగార్డుగా సేవలందించిన జె. భాగ్యవతి రిటైర్మెంట్‌ను పురస్కరించుకొని.. జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్ గురువారం ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు శాఖకు అనుబంధంగా ఉన్న స్వచ్ఛంద సంస్థనే హెూంగార్డ్ వ్యవస్థ అన్నారు. జె.భాగ్యవతి గత 20 ఏండ్ల క్రితం హెూంగార్డ్ వృత్తిలో చేరారని.. ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వహించారన్నారు. 2018 నుండి సఖీ సెంటర్ విధులు నిర్వహిస్తున్నారన్నారు. గత 20 ఏండ్లుగా జిల్లా పోలీసు శాఖకు ఎనలేని సేవలను అందించి, నిన్నటితో ఆమె వయస్సు 60 ఏండ్లు పూర్తి అవడంతో రిటైర్మెంట్ తీసుకున్నారన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని.. పోలీస్ శాఖ తరఫున వారికి, వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్. డీఎస్పీ జనార్ధన్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శివలింగం, విజయ్ కృష్ణ, ఆర్‌ఐలు రామరావ్, హన్మిరెడ్డి, హెూంగార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ సంగారెడ్డి

2

శుక్రవారం | 06 అక్టోబర్ 2023 | www.navatelangana.com

ప్రణాళికాబద్ధంగా కాలనీల అభివృద్ధి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో రెండు కోట్ల 40 ఆరు లక్షల రూపా యల అంచనాభయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు బుధవారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ.. నూతనంగా ఏర్పడిన అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో నేటి వరకు రూ.70 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. నేడు మున్సిపల్ పరిధిలో మూడు భారీ రిజర్వాయర్లు నిర్మించి ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మెన్ నందారం నరసింహా గౌడ్, అయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఘనంగా విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని టీఎన్‌జీవోఎస్ భవనంలో జిల్లా విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్, దేవీప్రసాద్ పాల్గొన్నారు. కాగా విశ్రాంతి ఉద్యోగులు వారి సమస్యలను చింతా ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాగా చింతా ప్రభాకర్‌కు పూర్తి మద్దతు ఇస్తామని విశ్రాంత ఉద్యోగులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం దేవీ ప్రసాద్ మాట్లాడుతూ.. 'చింతా ప్రభాకర్ గెలుపు తనకంటే మనకే ముఖ్యం' అని అన్నారు. చింతా ప్రభాకర్‌కు పూర్తి మద్దతు ఇస్తామని ఏకగ్రీవ తీర్మానం చేసిన విశ్రాంతి ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, రాజేందర్, డాక్టర్ శ్రీహరి, వెంకటేశ్వర్లు, కొండల్ రెడ్డి, విశ్రాంతి ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల గ్రామంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా.. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కె.వి నరసింహ చార్య, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పడమటి లక్ష్మారెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, గ్రామ పాలకవర్గం సభ్యులు గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పడమటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. అక్టోబర్ 15 నుండి 20వ తారీకు వరకు అంగరంగ వైభవంగా జరగనున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై.. స్వామి వారి కళ్యాణం తదితర కార్యక్రమాలను తిలకించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రంగనాథ చార్య, మాజీ దేవాలయ చైర్మన్ మద్దుల బాల్ రెడ్డి, కాలకంటి రవీందర్ రెడ్డి, రామక్కపేట భాస్కర్ రెడ్డి, మొగులయ్య, పుట్ట నరసింహారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారి వైద్య చికిత్సకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-సంగారెడ్డి

అల్లాదుర్గ్ మండలంలోని గడిపెద్దపూర్ గ్రామానికి చెందిన చిన్నారి వైష్ణవి అనారోగ్యంతో బాధపడుతూ సంగారెడ్డి పట్టణంలోని ఎస్‌వి హాస్పటల్ చికిత్స పొందుతున్నది. విషయం తెల్సుకుని పట్నం మాణిక్యం ఫౌండేషన్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ యువ నాయకులు పట్నం రవితేజ గురువారం చిన్నారి వైష్ణవిని చిరునవ్వుతో పలకరించారు. వైద్య ఖర్చులకు తమ ఫౌండేషన్ ద్వారా రూ.20,000 ఆర్థిక స ఆయం అందజేశారు.



13వ రోజుకు మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

నవతెలంగాణ-సంగారెడ్డి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల చేస్తున్న నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లును ప్రభుత్వం వెంటనే వారి బ్యాంకు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. వారి సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బోయిన్ లక్ష్మి, స్వరూప, పున్నెమ్మ, గాలిమ్మ, మానెమ్మ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ చీరల పంపిణీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్, ఖలీల్‌పూర్, మిర్జాపూర్ (బి), న్యామతబాద్, హుస్సేన్‌నగర్, గంగ్వార్ గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వీరమని రాజ్‌కుమార్, సరిత దేవదాస్, గ్రామ నాయకులు షబ్బీర్ ఖాన్, అప్పారావు పాటిల్, ఆశప్ప, ప్రణీత్ మహిళలు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో 'దామన్న' గెలుపు ఖాయం

నవతెలంగాణ-పుల్కల్

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంగా మోగించడంతో పాటు.. అందోల్ నియోజకవర్గంలో 'దామన్న' అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని చౌటకూర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే ఆందోల్ నియోజకవర్గంలో వేల సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. మునుముందు ఆందోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు కనీసం కార్యకర్తలు కూడా లేకుండా పోతారన్నారని ఎద్దేవా చేశారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో ఆందోల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.

మంత్రి హరీశ్‌రావు సభను దిగ్విజయం చేయాలి

- అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.శరత్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో రేపటి(శనివారం) మంత్రి హరీశ్‌రావు సభను దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్ స్థానిక అధికారులకు సూచించారు. బాగారెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ ఏర్పాట్లను గురు వారం పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి మంత్రి పర్యటనకు సంబంధించి తీసుకోవాల్సిన కార్యక్రమాలపై వివిధ శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశోక్, ఆర్డీఓ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు స్థానిక క్యాంపు కార్యాలయంలో టీఎస్ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్



చైర్మెన్ వై.నరోత్తం, డిసిఎంఎస్ చైర్మెన్‌లతో కలిసి నియోజకవర్గ సమన్వయకర్త దేవి ప్రసాద్ మాట్లాడారు. రేపు మధ్యాహ్నం రెండు గంటలకు ఝరాసంఘం మండలంలోని నిమ్జ్ ప్రాంతంలో ప్రత్యేక హెలికాప్టర్‌లో మంత్రి దిగుతారన్నారు. అక్కడి నుంచి ఝరాసంఘం మండలంలో రోడ్డుపనులకు శంకుస్థాపన, జహీరాబాద్ మండలంలో మాజీ ఎమ్మెల్యే భాగన్న విగ్రహావిష్కరణ, అనంతరం హెూతికేలో ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేస్తారన్నారు. అనంతరం జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతారన్నారు. తదనంతరం నియోజకవర్గంలో రూ.170 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. ఈ సమావేశంలో నాయకులు మహంకాళి శుభాష్ గుప్తా, విజయకుమార్, మోహియొద్దీన్, తన్జీమ్, శ్రీనివాసరెడ్డి, నర్సింలు యాదవ్, బాబి, నారాయణ యాదవ్ శ్రీకాంత్ రెడ్డి, సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

నవతెలంగాణ-పటాన్‌చెరు

గౌడల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేసున్నారని, నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణంలో బహుజనుల యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహాన్ని త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్టు పటాన్‌చెరు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. .గురువారం పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపైన పటాన్ చెరు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సొంత నిధులతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. అతి త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలో ఆవిష్కరిస్తామని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ గౌడ కులస్తులను పట్టించుకోలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ నాయకత్వంలో గౌడ కులస్తుల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతోపాటు 50 ఏండ్లు నిండిన ప్రతి గీత కార్మికుడికి రూ.2,016 పింఛన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని చెప్పారు.



చెట్టు పన్నులను రద్దు చేసి గీత కార్మికులకు అండగా ఉన్నది సీఎం కేసీఆరేనని గుర్తుచేశారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలో గౌడ కులస్తుల కోసం అతి త్వరలో 500 గజాల స్థలాన్ని కేటాయించబోతున్నట్లు ప్రకటించారు. పాపన్న ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, పట్టణ అధ్యక్షుడు అఫ్జల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రమోద్ గౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కంప్యూటర్ ఆపరేటర్ల పోస్టుకార్డులు



నవతెలంగాణ-సంగారెడ్డి

పంచాయత్ రాజ్ శాఖలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు తమ సమస్యల పరిష్కారానికి గురువారం ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు పంపించి నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో 13 ఏండ్లుగా 32 మంది జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లకు, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా పని చేస్తున్న 1619 మందికి పేస్కేల్ ఇచ్చి, జూని యర్ అసిస్టెంట్ హెూదా కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలని గత ఏడ్రోజులుగా సమ్మె చేస్తున్న విషయం విధితమే. ఈ సందర్భంగా తెలంగాణ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయిబాబా, అలివేణి మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో పని చేస్తున్న జిల్లా ప్రాజెక్ట్ మేనజ ర్లకు పే స్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు, జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మహిళా ఉద్యోగులందరికి వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలన్నారు. ఉద్యోగులందరికి ఆరోగ్య భీమా కల్పించి, మా యొక్క ఆరోగ్య భద్రతను కల్పించాలన్నారు. ఉద్యోగులలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం కల్పించి తమ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు యాదగిరి, సంతోష్ కుమార్, ప్రభు, మణికొండ, గౌరమ్మ, రాములు, దీన్ దయాల్, వీరన్న, గుండన్న తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..

- ఐలాపూర్ భూ కుంభకోణాలపై సమగ్ర విచారణకు కలెక్టర్ ఆదేశించినా.. పట్టించుకోని అధికారులు
- కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఐలాపూర్ భూ కుంభకోణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ.. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ఆరోపించారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సంగారెడ్డిలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మానిక్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ అసైన్మెంట్, చెరువు సికం లాంటి వందల ఎకరాల ప్రభుత్వ భూములను రాజకీయ నాయకుల, అధికారుల అండదండలతో కొందరు కబ్జా చేశారన్నారు. అసైన్మెంట్ భూములను పేదల నుంచి ఎంతో కొంత డబ్బులు ముట్టజెప్పి గుంజుకుంటున్నారన్నారు. గతంలో ప్రభుత్వం పేదలకిచ్చిన భూములకు కొత్త పాస్‌పుస్తకాలు ఇవ్వమంటే ఇవ్వడం లేదని.. వాటిని బ్లాక్ లిస్టులో పెడుతున్నారన్నారు. పేదలు ఇంటి స్థలం అడిగితే 100 గజాలు ఇవ్వడానికి భూములు లేవని అంటున్నారన్నారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుక ఎన్న పేదలపై దౌర్జన్యం చేసి గుడిసెలను తొలగిస్తున్నా రన్నారు. కానీ పెద్దపెద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు కబ్జాలకు పాల్పడితే మాత్ర పట్టించుకోవడం లేదని ఆరోపించారు.జిల్లాలో ప్రభుత్వ భూ కుంభకోణాలపై సమగ్ర విచారణ జరపాలని, కబ్జాలకు పాల్పడిన వారిపై ల్యాండ్ గ్రాబింగ్ క్రిమినల్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలని, కబ్జాలను తొలగించాలని డిమాండ్ చేశారు ఐలాపూర్ భూ కుంభకోణాలపై సమగ్ర విచారణ జరపాలని.. దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, అసైన్మెంట్ భూముల రైతులకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్, జిల్లా ఉపాధ్య క్షులు కొటారి నర్సింలు, కంది మండలాధ్యక్షులు ప్రభాకర్, సంగారెడ్డి మండల కార్యదర్శి దివాకర్, నాయకులు దత్తు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడిగా సంగన్న

నవతెలంగాణ-ఝరాసంగం

ఝరాసంగం మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడుగా సంగన్న ఏకగ్రీవంగా గురువారం ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షనల్ లో రాష్ట్ర సహాయ కార్యదర్శి సంగప్ప, తాలుకా అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్‌లను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకునే పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని సమావేశంలో తీర్మానించారన్నారు. ముదిరాజ్‌లు ఏకతాటిపై ఉండి ఐక్యమ్యంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం



నాయకులు అశోక్, మాణయ్య సిద్ధు, శంకర్, శ్రీనివాస్, క్రిష్ణా, యాదగిరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గల్లీ గల్లీలో సీసీరోడ్లు.. గడపగడపకు సంక్షేమ పథకాలు

- పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- ముత్తంగిలో రూ.3.28 కోట్లు, ఐనోలులో రూ.2.55 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం అబ్బురపడేలా ప్రగతి సాధిస్తుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పదేండ్ల కాలంలో 65 ఏళ్లలో సాధించని అభివృద్ధిని చేసి చూపెట్టడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపడుతూ పరిపాలన వికేంద్రీకరణ చేస్తూ బంగారు తెలంగాణ రూపకల్పన సాకారం చేస్తున్నట్లు చెప్పారు. పటాన్‌చెరు మండలం ముత్తంగిలో మూడు కోట్ల 28 లక్షల రూపాయలు, ఐనోలు గ్రామంలో రెండు కోట్ల 55 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని సాయి తేజ కాలనీలో జీవిఆర్ ఎంటర్‌ప్రైజెస్ సౌజన్యంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలో ప్రజల అవసరాలకు ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామసభల ద్వారా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ పూర్తి పారదర్శకతతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. 65 ఏళ్ల పాటు తెలంగాణను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిన కాంగ్రెస్ పార్టీ నేడు అమలుకు సాధ్యం కానీ హామీలు గుప్పిస్తూ ప్రజల వద్దకు ఓట్లు అడిగేందుకు వస్తోందని, ప్రజలు తమ ఓటు హక్కుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. దేశంలో మతసామరస్యాన్ని తుంగలో తొక్కుతూ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీకి తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెడతాంన్నారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఉపేందర్, పద్మ వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సునీల్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఈ సురేష్, ఎంపీడీవో బన్సీలాల్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేస్తాం



నవతెలంగాణ-న్యాల్‌కల్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.. ఇటీవలే అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని పార్టీ నియోజకవర్గ చీఫ్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి చంద్రశేఖర్ అన్నారు. 'వస్తున్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా గురువారం న్యాల్‌కల్, ఇబ్రహీంపూర్, ఉమ్నాపూర్, అత్నూర్, చినిగేపల్లి, డప్పూర్, ఇబ్రహింపూర్ గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో పేదవాడికి అన్నం తినే రేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. తాము అధికారంలోకి రాగానే నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఇక్కడ నూతన చెరుకు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేసానన్నారు. కాబట్టి ప్రజలు వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయ కులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, విలాస్‌రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, శుక్లవర్ధన్‌రెడ్డి, రాములు సెట్, హద్నూర్ షకీల్, గుణవంత్, కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోనీ గంగారం గ్రామంలో బ్యాంకు మిత్ర ఆధ్వర్యంలో ఏపీజీవీబీ ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యతపై గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. కళాబృందంతో బ్యాంకు పథకాలను మాటల, పాటల హాస్య లహరితో ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. వ్యవసాయ రుణాలు సకాలంలో చెల్లించి అధిక వడ్డీల భారీ నుండి ఉపశమనం పొందాలని, తప్పనిసరిగా ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతా కలిగి ఉండడంతో పాటు ఏటీఎం కార్డు, బ్యాంకు బ్యాంకు లావాదేవీలను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. వ్యక్తిగత బీమాలు పథకాల విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకంలో భాగంగా బ్యాంకులో ఏడాదికి రూ.436 చెల్లిస్తే రూ.2. లక్షల ప్రమాద బీమా ఉంటుందన్నారు. అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన రూ.20 వర్తిస్తుందన్నారు. అనంతరం నెల నెల జరుగుతున్న డ్వాక్రా మహిళల గ్రూప్‌ల గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ కౌన్సిలర్ ప్రవీణ్ కుమార్, సర్పంచ్ నరసింహులు, బ్యాంకు మిత్ర ప్రవీణ్, మాలిష్ నరసింహారెడ్డి, వార్డ్ మెంబర్లు పాండు, శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి కుమార్,అంజయ్య, విట్టల్ రెడ్డి, అంజిరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒకే తాటి పైకి ముదిరాజులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

రాష్ట్రంలో ముదిరాజ్‌లు అంతా ఒకేతాటిపైకి వచ్చి తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణంలో గురువారం పండగసాయన్న విగ్రహావిష్కరణకు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ నాయకులు పులిమామిడి రాజు, కాసాని వీరేష్, లల్లు ముదిరాజ్, బిత్తిరి సత్తి, దగడ్ సాయిలతో కలిసి హాజరైన నీలం మధు ముదిరాజ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముదిరాజ్‌లు రాజ్యాధికారం కోసం ఏకమై పోరాటానికి సిద్ధం అవుతున్నారన్నారు. పార్టీలు గుర్తించక పోవడంతో నష్టపోయే అవకాశం ఉందన్నారు. జనాభా ప్రాతిపాదికన ముదిరాజ్‌లకు అన్ని పార్టీలు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో స్వతంత్రంగా పోటీకి ముదిరాజుల బలాన్ని నిరూపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘం పెద్దలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గీతం ఏరో క్లబ్ ప్రారంభం

- లాంఛనంగా ప్రారంభించిన సెర్రూట్ ఏరోస్పేస్ డైరెక్టర్ డాక్టర్ సీవీఎస్ కిరణ్





నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో గీతం ఏరో క్లబ్ (జీఏసీ)ను స్కైరూట్ ఏరోస్పేస్ డైరెక్టర్ (పరిశోధన- అభివృద్ధి, వ్యూహాల) డాక్టర్ సి.వెంకట సాయికిరణ్ గురువారం ప్రారంభించారు. ఏరోస్పేస్‌సంబ ంధిత రంగాలలో విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు వారి వ్యక్తిగత అభివృద్ధి కోసం విలువైన అవకాశాలను అందించడం లక్ష్యంగా దీన్ని ఏర్పాటు చేశారు. ఏరోస్పేస్ లోతైన అవగాహనను పెంపొందించడం, అనుభ వాలను అందించడం, వివిధ రంగాలలో విద్యార్థుల వృద్ధిని ప్రోత్సహించాలని సంకల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సీవీఎస్ కిరణ్ తన ప్రసంగంలో విశ్వసనీయత ప్రాముఖ్యత, ఏరోస్పేస్ రంగంలో స్థిరమైన ఆవిష్కరణల అవసరాన్ని నొక్కిచెప్పారు. పాఠ్య పుస్తక జ్ఞానాన్ని నిజ జీవిత దృశ్యాలకు వర్తింపజేయాలని, ఇంజనీరింగ్ లోని వివిధ శాఖల విద్యార్థులతో బలమైన నెట్వర్లను అభివృద్ధి చేయ డుంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. పరిశ్రమలో విజయాన్ని సాధించడంలో బట్టుకృషి, నాయకత్వ లక్షణాలు, పారదర్శకతల ప్రాముఖ్యతను వివరించారు. స్టైమ్ (శాస్త్ర, సాంకేతిక, ఆంగ్ల, వెస్టు) విద్యను ప్రోత్సహించాలని, ఆ జ్ఞానాన్ని ఇతరులతో పంచుకోవాలని కోరారు. ఎందుకంటే పంచుకోవడం ద్వారా నిజమైన అభ్యాసం జరుగుతుందని డాక్టర్ కిరణ్ అభిప్రాయపడ్డారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి మాట్లాడుతూ, గీతం ఏరో క్లబ్ భవిష్యత్తు, దేశాభివృద్ధి దోహదపడే దాని సామర్థ్యం పట్ల ఆశాభావం వ్యక్తపరిచారు. ఆ క్లబ్ కు అవసరమైన సహాయ సహకారాలన్నింటినీ అందజేస్తామని హామీ ఇవ్వడమే గాక, స్వైరూట్ ఏరోస్పేస్ మరింత సహకారాన్ని పెంపొందిం చుకుంటానున్నారు. ఏరో క్లబ్ కార్యవర్గంతో పాటు వివిధ బృందాల సభ్యులు, అధ్యాపక సమన్వయకర్తల వివరాలను స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ఎస్.సీతారామ య్య, ఏరోస్పేస్ విభాగాధిపతి డాక్టర్ వి. హిమ బిందు ప్రకటించి, వారికి బ్యాడ్జీలను అందజేశారు. అధ్యాపక సమన్వయకర్తలలో ఒకరైన ఎస్. కిషోర్ కుమార్ అతిథులను స్వాగతించగా, మరో సమన్వయకర్త ప్రవీణ్ కుమార్ వందన సమర్పణ చేశారు.గీతం ఏరో క్లబ్ వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి, సమగ్ర పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి విద్యార్థులకు ఒక వేదికగా తోడ్పడమే గాక, వినూత్న ప్రాజెక్టులను అమలు చేయడానికి, విలక్షణ ఆలోచనలను ప్రోత్సహిస్తుందని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శుక్రవారం | 06 అక్టోబరు 2023 | www.navatelangana.com

మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- సర్పంచ్ మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండదండగా ఉంటూ వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మాసాయిపేట సర్పంచ్ మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం మాసాయిపేట మండల కేంద్రంలోని రామప్ప చెరువులో లక్షా 92 వేల చేప పిల్లలను వదిలారు. రావుట, కట్ల, బంగారు తీగ రకాల చేప పిల్లల్ని చెరువులో వదిలినట్లు తెలిపారు. ఆరు నెలల అనంతరం ఎదిగిన తర్వాత మత్స్యకారులు చేపలను పట్టి విక్రయించుకోవడం ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. మత్స్యకారులకు సామూహిక భవనం, వలలు, చేపల రవాణా సౌకర్యానికి మోటార్ వెహికల్ గతంలో అందజేశామన్నారు. చేపల పెంపకం ద్వారా వృత్తిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.

నర్సాపూర్‌లో అంగన్వాడీల సంబరాలు



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం నర్సాపూర్‌లో అంగన్వాడి టీచర్లు, ఆయాలు సంబరాలు చేసుకున్నారు.. నర్సాపూర్ పట్టణంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

చందూరు గ్రామంలో 5 పోలీసు ఉద్యోగాలు

- మండలంలో 8 సివిల్ ఒకటి ఎక్సైజ్ ఉద్యోగాలు పొందిన యువకులు

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని చందూర్ గ్రామం నుండి కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందిన 5 మంది యువకులు దయ్యాల భాను ప్రసాద్ సివిల్ అక్కమొల్ల అఖిల్ సివిల్, అక్కమొల్ల నిఖిల్ ఏఆర్, సంద్రు బాలకృష్ణ టీఎస్ఎస్పి, కుమ్మరి బాలకృష్ణ టీఎస్ఎస్పి కానిస్టేబుల్‌గా ఉద్యోగం సంపాదించారు. ఒకే గ్రామీణ ఇచ్చిందిన వీరందరూ 5 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని జగ్గంపేట గ్రామానికి చెందిన నదరి రాకేష్ సివిల్ ఉద్యోగాన్ని సంపాదించాడు. సోమక్కపేట గ్రామానికి చెందిన బెస్త శ్రీకాంత్ సివిల్ కానిస్టేబుల్ గా ఉద్యోగాన్ని పొందాడు, సౌమ్యక్కపేట గ్రామానికి రామగోని సందీప్ గౌడ్ సివిల్ ఉద్యోగాన్ని పొందాడు మండలంలో 8 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శివంపేట అభివృద్ధికి సహకారం అందిస్తా

- జెడ్పీటీసీ పబ్బ మహేష్



నవ తెలంగాణ-నర్సాపూర్

శివంపేట గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అన్నారు. గురువారం శివంపేట గ్రామపంచాయతీ పరిధిలోని 10వ వార్డులో జరుగుతున్న అండర్ డ్రైనేజ్ పనులను సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక ఉప సర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేష్, వార్డు సభ్యులు కొండల్, సింహం, పంబళ్ల సంతు, బీఆర్ఎస్వీ మెదక్ జిల్లా అధ్యక్షులు సుధీర్ రెడ్డి ఉన్నారు.

బోరు బావి తవ్వక పనులను ప్రారంభించిన జడ్పిటిసి

నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని దంతాన్ పల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద గురువారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధులతో బోరు బావి తవ్వక పనులను ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, సర్పంచ్ దుర్గేష్, మెదక్ జిల్లా బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు సుధీర్ రెడ్డి, ఎంపీటీసీ ఆకుల ఇందిరా శ్రీనివాస్, సీనియర్ నాయకులు కృష్ణారావు, శివంపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గోమారం ప్రణీత్ రెడ్డి, యాదవరావు, శ్రీనివాస్ రావు, రమేష్ ఉన్నారు.

హరీష్ రావును కలిసిన ఎంపీపీ

నవతెలంగాణ-నార్సింగి



ఎంపీపీ చిందం సబిత రవీందర్ తన పుట్టిన రోజు సందర్భంగా ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావును సిద్దిపేట క్యాంపు ఆఫీస్‌లో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపితో పాటు నార్సింగి ఎంపీటీసీ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు కుమ్మరి నర్సింలు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా సోమక్కపేట వాసి బెస్త శ్రీకాంత్

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని సౌమ్యక్కపేట గ్రామానికి చెందిన బెస్త శ్రీకాంత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా నియామకమయ్యారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ తండ్రి బెస్త దశరథ మాట్లాడుతూ ఎంతో కష్టపడి పిల్లలను చదివించానని, అందులో ఒకరు చిరంజీవి అడ్వకేట్‌గా విధులు నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం శ్రీకాంత్‌కు ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొందాడని హర్షం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉంటాం

- మల్క్యాపూర్ సర్పంచ్ మన్నే మహాదేవి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గ్రామంలో పేదల ఇంటి నిర్మాణం కోసం గృహలక్ష్మి పథకంలో మొదటి విడతగా మల్క్యాపూర్ కు రూ. 3 లక్షల మంజూరీకి సంబంధించి ఉత్తర్వులను అందజేయడంపై సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని సర్పంచ్ మన్నేమహాదేవి నవీన్, ఎంపీటీసీ పంజాల వెంకటమ్మ, ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్‌లు పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం కింద మొదటి విడత మంజూరైన లబ్ది దారులకు పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రొస్డింగ్ కాపీలను అందజేశారు. అలాగే బతుకమ్మ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. యువకుల కోసం ప్రభుత్వం పంపిణీ చేసిన క్రీడా సామాగ్రిని వారికి అందజేశారు.

యువకులు క్రీడలలో పాల్గొని ఆరోగ్యవంతంగా ఉండాలి

నవతెలంగాణ-నార్సింగి



యువకులు క్రీడలలో పాల్గొని ఆరోగ్యవంతంగా ఉండాలని వైస్ ఎంపిపి సుజాత శంకర్ అన్నారు. మండల పరిధిలోని జప్తీ శివనూర్ గ్రామంలో సర్పంచ్ షరీఫ్ షేక్ అధ్యక్షతన నిర్వహించిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుజాత శంకర్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం తరపున గ్రామాలకు చేరుకున్న క్రీడా సామాగ్రి క్రికెట్ కిట్, వాలీబాల్ కిట్‌లను గ్రామ యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వైస్ ఎంపిపిలు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. దేశ భవిష్యత్తు యువకులపై ఆధార పడి ఉందని, యువత ఆరోగ్యవంతంగా ఉండేందుకు క్రీడల్లో పాల్గొనాలన్నారు. యువత ఆరోగ్యం కోసం క్రీడా సామాగ్రి అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేణుక, వార్డు సభ్యులు శాకీర్, నయీం, సునీత, మహేందర్, సాలమ్మ, గంగయ్య పంచాయితీ కార్యదర్శి రాజు, మాజీ ఉప సర్పంచ్ రుక్కుద్దీన్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు యాదగిరి, మాజీ సర్పంచ్ అంజయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ చంద్రం గ్రామ మహిళలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ పంటపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రానికి చెందిన రైతులతో మండల వ్యవసాయ అధికారి మెం గని యాదగిరి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఒక ఎకరానికి ఎన్ని మొక్కలు నాటాలో, ప్రభుత్వం ద్వారా రాయితీ ఎంత, రైతు తమ వాటా కింద ఎంత డబ్బులు కట్టాలి, ఎలాంటి పరికరాలు అవసరమౌతాయి, డ్రిప్పు, వాడవలసిన ఎరువులు మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ పంట వేసుకోవాలని ఆసక్తి ఉన్న రైతులకు పొలంలో నీటి వసతి కొరకు బోరు ఉండాలని, నీరు నిలిచేటువంటి భూమి కాకుండా గరువు భూములు సరిపోతాయని వివరించారు. పంట వేసుకోవాలనుకున్న రైతులు వారి భూమి పాసుబుక్కు, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాసుబుక్కు, 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు లేదా వ్యసాయ అధికారి వద్ద ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్ట నాగులు, సంద మల్లేశం, సంద రాజు, పుట్ట సత్తయ్య, నాగరాజు, గుర్రాల స్వామి ఇతర రైతులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ఆత్మస్థైర్యం దెబ్బతీయొద్దు

- ఆరోగ్య శాఖ మంత్రి పట్టించుకున్న పాపాన పోలేదు
- ఆశాల సమస్యలు పరిష్కరించకుంటే ఛలో హైదరాబాద్
- కలెక్టరేట్‌ను ముట్టడించిన ఆశా వర్కర్లు
- డీఎంహెచ్ఓకు వినతి పత్రం అందజేత
- సీటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మల్లేషం





నవతెలంగాణ-మెదక్

ఆశా వర్కర్ల ఆత్మస్థైర్యం దెబ్బతీసే విధంగా మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు చులకనగా మాట్లాడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి. బస్వారాజ్, జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేషం అన్నారు. గురువారం ఆశా వర్కర్లు కలెక్టరేట్‌ను ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లారు. కలెక్టరేట్ లోపలికి పోలీసులు అనుమతించక పోవడంతో ప్రధాన ద్వారం వద్దే బైఠాయించి ధర్నా నిర్వహించారు. డీఎంహెచ్ఓ సంఘటన స్థలానికి వచ్చి వినతి పత్రం తీసుకోవాలని డిమాండ్ చేయడంతో డీఎంహెచ్ఓను ధర్నా వద్దకు వచ్చారు. ఆశాలు తమ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వారాజ్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేషం మాట్లాడుతూ ఆశా వర్కర్లు తమ హక్కుల సాధన కోసం గత 11 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు సంబంధించిన మంత్రి హరీశ్ రావు కనీసం ఆశా వర్కర్‌ల సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. రాత్రి ఒంటిగంటకైనా పేషెంట్లను హాస్పిటల్‌కు తీసుకువెళ్లడంలో ఆశా వర్కర్లు కీలకంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆశా వర్కర్లకు గౌరవ వేతనం సరిపోవడం లేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసం వేతనం రూ. 26 వేలు పెంచాలన్నారు. మెదక్ జిల్లాలో ఆశా వర్కర్ల పై మెడికల్ అధికారులు, ఏఎన్ఎంలు, సూపర్ వైజర్లు చేసే పనికి ప్రభుత్వం ఇంత కంటే ఎక్కువ జీతం ఇస్తారా అనే విధంగా హేళనగా, చులకనగా మాట్లాడడంతో ఆశా వర్కర్ల ఆత్మ స్థైర్యం దెబ్బ తింటుదన్నారు. ఆశా వర్కర్లు అకస్మాత్తుగా చనిపోతే కనీసం ప్రమాద బీమా, ఈఎస్ఐ, పీఎఫ్, ఆరోగ్య భద్రత వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యల్ని పరిష్కరించకపోతే హైదరాబాద్ స్తంభించే పద్ధతిలో చలో హైదరాబాద్ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, నాయకులు సావిత్రి, స్వప్న, స్వరూప, మంజుల, ప్రభావతి, పద్మ, కనకదుర్గ, రేణుక, దేవమ్మ పాల్గొన్నారు.

సర్వ మతాలకు సమ ప్రాధాన్యత

- జెడ్పి చైర్ పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

రాష్ట్రంలో సర్వ మతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ పాటు పడుతున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ పాల్గొని ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డితో కలిసి గృహలక్ష్మి లబ్దిదారులకు మంజూరు ఉత్తర్వులతో పాటు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సొంతింటి కలలు నెరవేర్చాలనే ఉద్దేశంతో ఇల్లు కట్టుకునే వారికి గృహలక్ష్మి పథకం ద్వారా రూ. 3 లక్షలను అందజేస్తున్నట్టు వారు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా అందించని విధంగా గృహ నిర్మాణానికి రూ. 3 లక్షలను కేటాయిస్తూ ప్రజలను ఆదుకుంటున్నారని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని సర్వ మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ వారి పర్వదినాలకు నూతన బట్టలను అందజేస్తూ ఆదుకుంటున్నారన్నారు. అలాగే మండలంలో 625 మంది లబ్దిదారులకు గృహ లక్ష్మీ పథకం ద్వారా రూ. 3 లక్షలకు సంబంధించిన ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి, మాజీ ఫుడ్స్ చైర్మెన్ గంగుమల ఎలక్షన్ రెడ్డి, ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్, ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో యాదగిరి రెడ్డి, మండల వైస్ ఎంపీపీ యాంజాల విట్టల్ రెడ్డి, నాయకులు పొట్యోళ్ల వెంకట్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వరి ముదిరాజ్, శ్రీహరి గౌడ్, మన్నె ధర్మేందర్‌లతోపాటు ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

వసూళ్ల విలేకరులకు 14 రోజుల రిమాండ్, జైల్‌కు తరలింపు

నవతెలంగాణ-నార్సింగి





మండల కేంద్రంలో గత నెల 12 న రైస్ మిల్ యజమానులను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ పట్టుబడిన ఐదుగురు విలేకరులను జిల్లా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారని నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ విలేకరులకు తెలిపారు. గత నెలలో కామారెడ్డి జిల్లాకు చెందిన కుక్కల రాజు, దాసరి నాగరాజు, వడ్ల రాజేందర్, రాజమౌళి, కిరణ్‌లు మండల పరిధిలోని సంకాపూర్ గ్రామం వద్ద రైస్ మిల్ యజమానికి చెందిన వడ్ల లారీలను ఆపి డబ్బులు డిమాండ్ చేయగా, డ్రైవర్ మిల్లు యజమానికి ఫోన్ చేసి పిలిపించాడు. అక్కడకు చేరుకున్న మిల్లు యజమాని వారి మాటలకు సందేహించి మండల విలేకరులను పిలిచాడు. నకిలీ విలేకరులని తేల్చిన విలేకరులు వారిని పట్టుకుని నార్సింగి పోలీసులకు సమాచారం అందించగా నకిలీ విలేకరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలలో ఉండగా నార్సింగి ఎస్ఐ బెయిల్ మంజూరు చేయకూడదని కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. వాదనలు విన్న న్యాయమూర్తి వారి బెయిల్ పిటిషన్ రద్దు చేస్తూ వారిని 14 రోజుల రిమాండ్ విధించగా, ఐదుగురిని మెదక్ సబ్ జైల్‌కు తరలించారని ఎస్ఐ అహ్మద్ వెల్లడించారు.

మహమ్మద్ నగర్ భూములపై విచారణ

నవతెలంగాణ-కౌడిపల్లి



కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన 21 మంది రైతుల భూములు ఆర్డిఓ శ్రీనివాస్ విచారణ చేపట్టారు. తాతల కాలం నుంచి సాగు చేస్తున్న పట్టా పొలాలను పరం పోగు భూములుగా మార్చడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన ఫాతిమా బేగం నుంచి కొనుగోలు చేసిన 75 ఎకరాల భూమి 2018లో పరంపోగులుగా మార్చిన అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. 60 సంవత్సరాలుగా కాస్తులో ఉంటూ భూములు సాగు చేస్తున్న మరికొందరు ఇండ్లు కూడా కట్టుకున్నామని ఇలాంటి భూములు ధరణి రావడంతో అధికార పార్టీకి చెందిన నాయకులు పరంపోగులుగా మార్చడం ఏమిటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆఫీసులో చుట్టూ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో బాధిత రైతులు 2022లో హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిలో భాగంగానే కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో శ్రీనివాస్ కౌడిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత రైతులను విచారణ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన రికార్డును పరిశీలించి త్వరలోనే రైతులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు

నవతెలంగాణ-టేక్మాల్



సమస్యల్ని పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తే నిర్బంధాలు ప్రయోగిస్తారా అని హెల్త్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షులు సుగుణాకర్ అన్నారు. గురువారం చలో డైరెక్టర్ కార్యక్రమానికి బయలుదేరి వెళుతున్న హెల్త్ అసిస్టెంట్లను టేక్మాల్ పోలీస్ లు అక్రమంగా అడ్డుకుని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సరికాదన్నారు. ఆరోగ్యశాఖలో ఉద్యోగుల క్రమబద్ధీకరణ పేరుతో జీవో నెంబర్ 142 తీసుకువచ్చి 4వేల ఉద్యోగాలను ఊడబీకే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యను ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమను పోలీసులు తమపై నిర్బంధాన్ని కొనసాగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వానికి ఏజెంట్లా పని చేస్తూ పోలీసులు ఆత్మగౌరాన్ని దెబ్బతీసే విధంగా అరెస్టులు చేయడమేంటన్నారు. ప్రజా సేవలో 20 ఏళ్ల ప్రజలతో మమేకమై ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న తమను నిర్బంధించడం సరికాదన్నారు.. కొత్త ఉద్యోగాలు వేయకపోగా ఉన్న ఉద్యోగాలను తొలగించడం ఏంటని ప్రశ్నించారు. కొంతమందికి అవకాశం కల్పించినంత మాత్రాన ఉద్యమం ఆగుతుంది అనుకోవడం భ్రమే అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భూదేవి, హెల్త్ సూపర్వైజర్ మూవీస్, పబ్లిక్ హెల్త్ నర్స్ వసంత, హెల్త్ సూపర్వైజర్ శశికళ, తదితరులు ఉన్నారు.

ఇద్దరు అన్నదమ్ములకు కానిస్టేబుల్ ఉద్యోగాలు

- ఘనంగా సన్మానించిన గౌడ సంఘం



నవతెలంగాణ-వెల్దుర్తి

కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఒకే కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ములకు ఉద్యోగాలు రావడం పట్ల గౌడ సంఘానికి చెందిన ఆ సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేసింది. మండల కేంద్రానికి చెందిన జెగ్గా మంగమ్మ యాదగౌడ్ దంపతులకు చెందిన మధు గౌడ్, నవీన్ గౌడ్ ఇద్దరూ అన్నదమ్ములు. కానిస్టేబుల్ ఉద్యోగ నియామక పరీక్షల్లో ప్రతిభ చాటి ఉద్యోగానికి ఎంపికయ్యారు. వారికి ఉద్యోగాలు రావడంతో గురువారం మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదమ్ములిద్దరిని శాలువులతో సన్మానించి స్వీట్లు పంచి పెట్టారు. నిరుపేద కుటుంబంలో పుట్టి అహర్నిశలు కష్టపడి మధు గౌడ్ సివిల్ కానిస్టేబుల్, నవీన్ గౌడ్ ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడం సంతోషంగా ఉందని గౌడ సంఘం ప్రతినిధులు అభినందించారు. అదే వాడకు చెందిన తన్నీరు విష్ణుకు బెటాలియన్‌లో కానిస్టేబుల్ ఉద్యోగం రావడం కూడా సంతోషంగా ఉందన్నారు. ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన హుస్సాపుద్దీన్ కుమారుడు యూసఫ్ ఉద్దీన్ బెటాలియన్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక కావడంతో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డితో పాటు గ్రామ పెద్దలు శాలువాలతో యూసూపొద్దీన్‌ను సన్మానించి స్వీట్లు పంచిపెట్టారు.

కాంగ్రెస్‌లో కొనసాగుతున్న రాజీనామాల పర్వం

- కంఠారెడ్డితోనే పయనమంటున్న కాంగ్రెస్‌శ్రేణులు



నవతెలంగాణ-మెదక్

మెదక్ కాంగ్రెస్ పార్టీలో రాజీనామాల పర్వం కొనసాగుతున్నాయి. డీసీసీ అధ్యక్షులుగా పనిచేసిన కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసిన విషయం విధితమే. ఆయనకు మద్దతుగా నియోజకవర్గంలో పలు మండలాల్లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేస్తున్నారు. గురువారం మెదక్ పట్టణానికి చెందిన ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాం సుందర్, కాంగ్రెస్ పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు చందు గౌడ్, జిల్లా కార్యదర్శి నయీం, నాయకులు రామారావు, జగదీష్, యధుల్, పోచయ్య రవి తదితరులు కూడా రాజీనామా చేశారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తిరుపతి రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. మెదక్‌లో కాంగ్రెస్ పార్టీ బతికుందంటే తిరుపతిరెడ్డి తీసుకున్న ప్రత్యేక చొరవ వల్లనే సాధ్యపడిందన్నారు. అలాంటి నాయకుడికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నమ్మించి మోసం చేసిందని వాపోయారు. తమ భవిష్యత్ ప్రయాణం కంఠారెడ్డితోనే అని స్పష్టం చేశారు.

సర్వాంగ సుందరంగా తూప్రాన్ పెద్ద చెరువు

- షికారు బోటును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువును సర్వాంగ సుందరంగా మారుస్తున్నట్టు రాష్ట్ర మంత్రి హరీష్ రావు ఆశీస్సులతో చెరువులో బోటును ఏర్పాటు చేసినట్టు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం తూప్రాన్ పెద్ద చెరువులో బోటును మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు తూప్రాన్ పెద్ద చెరువు అంటే తుమ్మ చెట్లకు, తూటి పొదలకు నిలయంగా కనీసం కట్టపై నుంచి నడవలేని పరిస్థితి ఉండేన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తూప్రాన్‌ను మున్సిపల్‌గా ఏర్పాటు చేయడంతో అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. అభివృద్ధి జరుగుతుందనడానికి ఇది ఒక నిదర్శనమన్నారు. మున్సిపల్ చైర్మన్ పొంది రాఘవేందర్ గౌడ్ బోట్లు కావాలని అడిగిన వెంటనే తూప్రాన్ చెరువులోకి బోట్లను పంపిన సందర్భంగా మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. తూప్రాన్ మున్సిపల్ అభివృద్ధి కోసం అన్ని విధాల సహకరిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, డి.ఎస్.పి యాదగిరి రెడ్డి, ఎలక్షన్ రెడ్డి , కమిషనర్ మోహన్ , సిఐ శ్రీధర్ , ఎస్సై శివానందం, మున్సిపల్ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, శ్రీశైలం గౌడ్, రవీందర్ రెడ్డి, నాయకులు సత్య లింగం రఘుపతి వెంకట్ గౌడ్, దుర్గా రెడ్డి, సత్య నారాయ ణ, పట్టణ అధ్యక్షులు సతీష్ చారీ, వార్డు అధ్యక్షులు సర్గల శ్రీనివాస్, ఆంజనేయులు, నాయకులు ర్యాకల కృష్ణ గౌడ్, ఎక్కల్ దేవ్ వెంకటేష్ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయిలో క్రీడాకారులకు క్రీడా కిట్లు పంపిణీ

- ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలని ఉద్దేశంతో క్రీడా కిట్లను పంపిణీ చేసి యువతను ప్రోత్సహిస్తున్నారని ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కోనాయిపల్లి పిటి గ్రామంలో యువతకు క్రీడా కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకే ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అలాగే వారిని క్రీడాకారులుగా చేయాలనే ఆలోచనతో వారికోసం క్రీడ కిట్లను అందజేసి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని క్రీడలతో దేహదారుఢ్యంతో పాటు మేధోశక్తి పెరుగుతుందని యువత క్రీడలకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాష బోయిన ప్రభావతి ముదిరాజ్, ఉప సర్పంచ్ మన్నే ధర్మేందర్, నాయకులు రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

రాష్ట్ర నాయకులు శివగోని పెంట గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించడంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నట్టు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శివగోని పెంట గౌడ్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామంలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్‌తో గ్రామ ప్రధాన రహదారి సుమారు కిలోమీటరున్నర బీటీ రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగారెడ్డిపేట గ్రామంలో ప్రధాన రహదారి వాడు కావడంతో ప్రభుత్వం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు దాంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో గ్రామాలలో రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలుతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివగోని సుగుణమ్మ, ఉపసర్పంచ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, కడపల రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు అనిల్ రెడ్డి, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
శుక్రవారం | 06 అక్టోబరు 2023 | www.navatelangana.com

అంక్షాపూర్‌లో గ్రామ పంచాయతీ కార్మికురాలు మృతి



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అంక్షాపూర్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికురాలు దేవులపల్లి రేణుక అకస్మాత్తుగా గురువారం మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని సీఐటీయూ జిల్లా నాయకుడు దేవులపల్లి రాజమౌళి పరామర్శించారు. విషయాన్ని గ్రామ సర్పంచ్ పినకేశి శ్రీనివాస్ రెడ్డి ఫోన్ లో ఆర్థిక, ఆరోగ్య మంత్రి హరీష్ రావుకు తెలియజేశారు. దహన సంస్కారాలకు తక్షణ సహాయంగా గ్రామ పంచాయతీ తరపున పదివేల రూపాయలు, మంత్రి తరపున మరో ఐదు వేల రుపాయాలు వారి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్, చంద్రకళ, వార్డు సభ్యులు సిద్దిమల్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా పరిషత్ నిధులనుండి ఐదు లక్షలు సీసీ రోడ్డు నిర్మాణం పనుల కోసం కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ , ఎంపీటీసీ చెట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

బత్తులవానిపల్లిలో బతుకమ్మ చీరల పంపిణీ



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని బత్తులవానిపల్లి గ్రామంలో గురువారం ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ చేతులమీదుగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పండుగ కానుకగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారన్నారు. మండలంలోని గ్రామాలకు మొత్తం రూ.14,220 చీరలు వచ్చినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ప్రతీకైనా బతుకమ్మ పండుగను రాష్ట్ర ఆడపడుచులు సంతోషంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, సర్పంచ్ కన్నం లక్ష్మి రాజు, ఎంపీటీసీ కొడముంజ మల్లవ్వ రాజు, ఉపసర్పంచ్ బత్తుల రాములు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, మహిళలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ధర్మాజీపేట విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) వాలీబాల్ అండర్ -17 బాలికల విభాగంలో దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. విద్యార్థినిలు అక్షయ, నందిని, హర్షిని, స్పందన, అంజలి, ఐశ్వర్య, నందిని, శ్రీజ, విశాలి తమ అత్యున్నత క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి ధర్మాజీపేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల పేరును జిల్లా స్థాయిలో మారు మ్రోగించారని ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాస్, పిఈటి వి.నరేష్ తెలిపారు. గురువారం మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్, 7, 8, 9 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బత్తుల స్వామిలు విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. 7వ వార్డు కౌన్సిలర్ దివిటి కనకయ్య రూ.5 వేలు, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ పెంటమ్మ రూ.2 వేల ఆర్థిక ప్రోత్సాహాన్ని విద్యార్థినులకు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం సాదత్ అలీ, శ్రీనివాస్ గౌడ్, శ్రీదేవి, వెంకట కృష్ణమాచారి, కృష్ణమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, నరేష్, బాలకృష్ణ, పద్మావతి, చంద్రశేఖర్, రాజేందర్, సిఆర్ పి నవీన్ కుమార్ పలువురున్నారు.

కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయిన అభ్యర్థులకు కౌన్సిలర్ సన్మానం



నవతెలంగాణ-దుబ్బాక

ఇటీవలే వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో సెలెక్ట్ అయిన అభ్యర్థులను 11వ వార్డు కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్ అభినందించారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డుకు చెందిన మహమ్మద్ ముజుమా బేగం, కొదారి సత్యంలను కౌన్సిలర్ శ్రీజ శ్రీకాంత్ శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సమాజ సేవలో పోలీసు ఉద్యోగం అతి ముఖ్యమైనదన్నారు. లచ్చపేటకు పేరు ప్రఖ్యాతలు తెచ్చేలా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగాలని ఆకాంక్షించారు. సావిత్రి, కూరపాటి వెంకటేష్, షారుక్, రమేష్, పలువురున్నారు.

మద్దూరులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

ఎమ్మెల్సీ పల్ల రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఖజా ఆరిఫ్ సహకారంతో మంజూరైన తొమ్మిది లక్షల నిధులతో మండల కేంద్రంలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ల పసి అహ్మద్, కోడూరు జిలాని సిద్దిక్, మాజీ ఎంపిటిసి బూరుగు నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ నీల బాలకృష్ణ, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఎండి కరీముద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం, బి ఆర్ ఎస్ నాయకులు బోయిని మనోహర్, రాచకొండ సాయిలు, బూరుగు రాజు, మౌలానా, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి షకిల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు

దళిత బంధు అమల్లో ప్రభుత్వం విఫలం

- మాలమహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో దళిత బంధు అమలులో పూర్తిగా విఫలమైందని మాల మహానాడు రాష్ట్ర విభజన కార్యదర్శి నిరుడు స్వామి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ దళితుల భూములు రైల్వే లైన్, కొండపోచమ్మ కాలువలో నిర్మాణంలో పోయినట్లు ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ కేసీఆర్ నియోజకవర్గంలో దళితులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన చెందారు. తొమ్మిది సంవత్సరాల నుంచి దళితులకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. దళితులకు ఇచ్చిన హామీలన్నీ ఇంకా నెరవేర్చ లేదన్నారు. దళితులకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇచ్చి వారికి న్యాయం చేయాలని, లేనట్లయితే వచ్చే ఎలక్షన్లో దళితులే గుణపాఠం చెపుతారని హెచ్చరించారు.

సబ్బండ వర్గాలకు అండగా సీఎం కేసీఆర్.



నవతెలంగాణ-తొగుట

సబ్బండ వర్గాలకు అండగా నిలుస్తూ, కుల,మత సామరస్యానికి పెద్ద పీఠ వేస్తూ సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలుస్తున్నారని సర్పంచ్ పాత్కుల లీలదేవి వెంకటేశం, ఎంపీటీసీలు కంకణాల నర్సింలు పేర్కొ న్నారు. గురువారం మండలంలోని వేంకట్రావుపేటలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాతే రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ పండుగల ను రాష్ట్ర పండుగలుగా గుర్తించి కానుకగా చీరెలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ పాలకుడిగా అన్ని వర్గాలను సమ భావనతో చూస్తూ సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో రైతుబంధు గ్రామ అధ్యక్షుడు బండారు స్వామిగౌడ్, కార్యదర్శి నర్సింగరావు, సీఏ సుధ, వార్డు సభ్యురాలు భీమరి కవిత, నాయకులు పిట్ల వెంకటయ్య, భీమరి స్వామి, ఎఫ్ఏ కల్లెపు నవీన్ కుమార్, కారోబారి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇరువురు మృతి



నవతెలంగాణ-ములుగు

ఎదురుగా వస్తున్న కుక్కను తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపుతప్పి గోడను ఢీకొన్న ప్రమాదంలో ఇరువురు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని తునికి బొల్లారంలో చోటుచేసుకుంది. ములుగు ఎస్సై విజయ్ నారాయణ వివరాల ప్రకారం నర్సాపూర్ గ్రామానికి చెందిన సాయికుమార్ (22) సంవత్సరాలు బుధవారం రాత్రి గణేష్ నిమజ్జనం ఉందని ఇంటి నుంచి వెళ్లి తన స్నేహితుడైన పొడిపల్లి నవీన్ (22)ను తీసుకొని తన ద్విచక్ర వాహనంపై వంటిమామిడికి వెళుతుండగా మార్గమధ్యలో తునికి బొల్లారం గ్రామంలో గల కటికే నవీన్ మటన్ షాపు వద్ద ఎదురుగా వస్తున్న కుక్కను తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపు తప్పి గోడను ఢీకొనగా సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. పొడిపల్లి నవీన్‌కు తీవ్రంగా గాయాలు కాగా అతడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని వెల్నెస్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి నవీన్ మృతి చెందాడు. సాయికుమార్ తండ్రి చంద్రీ నరేందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్దూరు డిప్యూటీ తహసిల్దార్ జాడ ఎక్కడ...?

- నెల రోజులుగా డిప్యూటీ తహసిల్దార్ విధులకు గైర్హాజర్
- ఉన్నతాధికారులకు సమాచారం లేకుండానే విధులకు గైర్హాజర్
- డిప్యూటీ తహసిల్దార్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్న తహసిల్దార్

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న డిప్యూటీ తహసిల్దార్ గోపాల్ నెల రోజులుగా ఎలాంటి సెలవు పత్రం లేకుండా విధులకు హాజరు కావడం లేదు. ఉన్నత స్థాయి అధికారులకు సమాచారం లేకుండా విధులకు గైర్హాజర్ కావడంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మద్దూరు డిప్యూటీ తహసిల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న గోపాల్ దూల్మిట్ట ఇంచార్జ్ తహసిల్దార్‌గా విధులు నిర్వర్తించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి మండలానికి రెగ్యులర్ తహసిల్దార్లను ప్రభుత్వం నియమించడంతో బదిలీల్లో భాగంగా దూల్మిట్ట తహసిల్దార్‌గా శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అక్కడ ఇంచార్జ్ తహసిల్దార్‌గా పనిచేసిన గోపాల్ అక్టోబర్ 21న దూల్మిట్ట తహసిల్దార్ కార్యాలయం నుంచి రిలీవ్ అయ్యి మద్దూరు డిప్యూటీ తహసిల్దార్‌గా జాయిన్ అయ్యారు. నాలుగు రోజులు విధులకు హాజరయ్యారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్నతాధికారులకు ఎలాంటి సమాచారం లేకుండా తహసిల్దార్ కార్యాలయానికి డిప్యూటీ తహసిల్దార్ రాకపోవడం విడ్డూరంగా ఉందని మండల ప్రజలు మండిపడుతున్నారు. ఉన్నత స్థాయి అధికారుల అండదండలతోటే డిప్యూటీ తహసిల్దార్ ఎలాంటి సెలవు పత్రం లేకుండా తన ఇష్టం వచ్చినట్లు విధులకు హాజరు కావడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలాఉండగా సెలవు పత్రం పెట్టకుండా తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది జీతాలు సైతం డిప్యూటీ తహసిల్దార్ తన ఇంటి దగ్గరే జీతాలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. నెలరోజుల నుంచి తహసిల్దార్ కార్యాలయంలో విధులకు హాజరుకాని డిప్యూటీ తహసిల్దార్‌పై జిల్లా స్థాయి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా

-తహసీల్దార్ అనంతరెడ్డి

ఈ విషయంపై తహసిల్దార్ అనంత రెడ్డిని వివరణ కోరగా డిప్యూటీ తహసిల్దార్ గోపాల్ అక్టోబర్ 21న విధుల్లో చేరారని, విధుల్లో చేరి నాలుగు రోజులు మాత్రమే విధులకు హాజరయ్యారని తనకు జ్వరం వచ్చిందని చెప్పారని ఆయన తెలిపారు, డిప్యూటీ తహసిల్దార్ గోపాల్ నెల రోజులుగా ఎలాంటి సెలవు పత్రం ఇవ్వలేదని ఆయన తెలిపారు, డిప్యూటీ తహసిల్దార్‌కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదని అతనిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఇక గాంధీకి పోవుడు బంద్

- ప్రాథమిక చికిత్స నుండి ప్రాణాంతక వ్యాధుల వరకు వైద్య సేవలు
- రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలో వేయి పడగల ఆసుపత్రిని ప్రారంభించుకున్నామని, ప్రథమ చికిత్స నుంచి ప్రాణాంతక వ్యాధుల వరకు ఇక్కడే వైద్య సేవలు అందుతాయని, ఇక గాంధీకి పోవుడు బందు అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. సిద్దిపేటలో మెడికల్ కాలేజీలకు అనుబంధంగా నూతనంగా నిర్మించిన 1000 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఎమ్మెల్సీ రఘుతం రెడ్డి, సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ విమల థామస్, సూపరింటెండెంట్ కిషోర్, టి ఎస్ ఎం ఐ డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ నిర్మించడం వల్ల కార్మికుల పిల్లలు, పేద పిల్లలు ఈ రోజు డాక్టర్లుగా తయారవుతున్నారన్నారు. 175 సీట్లు సిద్దిపేట మెడికల్ కళాశాలలో అడ్మిషన్లు పొందుతారని, ఇందులో 25 సీట్లు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి చదువుతున్నరని, ఢిల్లీ , రాజస్థాన్ లాంటి రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి చదువుతున్నారంటే తెలంగాణ అభివృద్ధి ఏంటో అర్థం అవుతుందని అన్నారు. గతంలో మెరుగైన వైద్యం కోసం గాంధీ, ఉస్మానియా ఆసుపత్రికి పంపించేవారు కానీ ఇకపై నుండి ఇక్కడే సూపర్ స్పెషాలిటీ సేవలు అందుతాయని అన్నారు. ఐదవ అంతస్తులు 15 అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అందులో 8 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు నిర్మించుకున్నామని తెలిపారు. నాలుగవ అంతస్తులో 100 ఐసియు బెడ్లు ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈ ఆస్పత్రిలో 40 పడకల డయాలసిస్ కేంద్రం ఏర్పాటు, 30 పడకలతో ఎమర్జెన్సీ వార్డు ఏర్పాటు చేసుకున్నమని, 23 కోట్లతో 50 పడకల సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ బ్లాకు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ప్రస్తుతం 13 డిపార్మెంట్ లో పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, మరో 3 నూతన పీజీ సీట్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఏడాది 62 మంది పీజీ విద్యార్థులకు కూడా చదివే అవకాశం ఉందని అన్నారు. సంపన్నుల పిల్లలే డాక్టర్ చదువు చదవాలన్న నానుడిని మారుస్తూ రైతులు, కూలీల పిల్లలు కూడా ఎంబీబీఎస్ చేసే అవకాశం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చారన్నారు. స్టాఫ్ నర్స్ ల పేరు మారుస్తూ నర్సింగ్ డాక్టర్ గా పిలుస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. 280 మంది డాక్టర్ లు 24 గంటలు సేవలు అందిస్తారని తెలిపారు. తెలంగాణ రావడం వల్లనే , సీఎం కేసీఆర్ సహకారంతో జిల్లా ఏర్పాటు, రైలు, గోదావరి జలలు, ఆసుపత్రి ఏర్పాటు చేసుకున్నామ న్నారు. వేయి పడకల ఆస్పత్రి మనకు ఇచ్చిన ముఖ్య మంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు, సిద్దిపేట ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, పాల సాయిరాం, వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





సంపూర్ణ స్వచ్ఛ ఆరోగ్య సిద్ధిపేటనే మా లక్ష్యం

- రుతుప్రేమ యాప్ ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

రుతుప్రేమ కార్యక్రమంతో దేశానికే సిద్దిపేట ఆదర్శంగా నిలవబోతున్నదని, సంపూర్ణ స్వచ్ఛ ఆరోగ్య సిద్దిపేటనే మా లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో గురువారం ఉదయం రుతుప్రేమ యాప్‌ను ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, పోలీసు కమిషనర్ శ్వేత, జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, మున్సిపల్ చైర్మన్ మంజుల-రాజనర్సు, జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మానవ మనడగకు మూల కారణం రుతుచక్రం, మానవ మనుగడను శాసించేది రుతుచక్రమని, రుతుచక్రం లేకుంటే జీవన చక్రమే లేదని తెలిపారు. సంపూర్ణ స్వచ్ఛ ఆరోగ్య సిద్దిపేటనే తమ లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. సామాజిక మార్పుకోసం, తనవంతు బాధ్యతగా ఏమీ ఆశించకుండా డాక్టర్ శాంతి చేస్తున్న సేవలను కొనియాడారు. రూ.1.53 కోట్లు వెచ్చించి నియోజకవర్గ పరిధిలోని 53వేల మంది మహిళలకు మెన్స్ట్రువల్ కప్పులు అందించినట్లు పేర్కొన్నారు. అలాగే సెట్విన్ ఆధ్వర్యంలో 200మందికి ఉచితంగా కుట్టు మిషను శిక్షణ ఇచ్చి, ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఐరన్ లోపంతో బాధపడుతున్న కౌమార బాలికలకు బలవర్ధకమైన ఆహార పదార్థాలు అందజేతలో భాగంగా ఐరన్ కంటెంట్ తక్కువ ఉన్న 54 మంది విద్యార్థినీలకు 7శాతం కంటే తక్కువ ఐరన్ కంటెంట్ ఉన్నవారికి పోషకాహార కిట్స్ ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్సీ గురుకుల పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు 100 మందికి ల్యాప్ ట్యాప్ లు అందిస్తున్నట్లు, రాబోయే రోజుల్లో మరో 900 మందికి అందిస్తామని భరోసా ఇచ్చారు. అంతకు ముందు జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ 2021లో రుతుప్రేమను ప్రారంభించి, సిద్ది పేటలోని అన్నీ మున్సిపాలిటీ వార్డుల్లో, నియోజకవర్గ పరిధిలోని 91 గ్రామ పంచాయతీలలో 1 లక్ష 33 వేల మందికి అవగాహన కల్పించామని తెలిపారు. అలాగే 53 వేల 067 మంది మహిళలకు రుతుప్రేమ మెన్స్ట్రువల్ కప్పులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, డీపీఓ దేవకి, బీసీ కార్పోరేషన్ ఈడీ సరోజ, సెట్విన్ అమీనా, జిల్లా అధికార యంత్రాంగం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ చీరలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



నవతెలంగాణ-దుబ్బాక

బతుకమ్మ పండుగ సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో బతుకమ్మ చీరలను కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డితో కలిసి చైర్ పర్సన్ వనిత భూమిరెడ్డి పంపిణీ చేశారు.ఆ తర్వాత పురపాలక సంఘ కార్యాలయం వద్ద 'కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల'ను కౌన్సిలర్లతో కలిసి పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం వారి అభివృద్ధే ధ్యేయంగా కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ నెల 6 నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం పూట అల్పాహారం పంపిణీ అన్న కార్యక్రమాన్ని కూడా కేసీఆర్ సర్కారు చేపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్,కౌన్సిలర్లు ఇల్లందుల శ్రీనివాస్,దుబ్బాక బాలకృష్ణ గౌడ్,దేవుని లలిత చంద్రయ్య, దివిటి కనకయ్య,కో ఆప్షన్ మెంబర్ పెంటమ్మ, బిఆర్ఎస్ నాయకులు గన్నె భూమిరెడ్డి, అధికం బాలకిషన్ గౌడ్, గోనెపల్లి సంజీవరెడ్డి, మున్సిపల్ సిబ్బంది పలువురున్నారు.

జిల్లా ఓటర్లు 9,25,398.. వెల్లడించిన ఎన్నికల సంఘం

నవతెలంగాణ-సిద్దిపేట్ కలెక్టర్

జిల్లాలో ఓటర్ల లెక్క తేలింది. ఎన్నికల సంఘం తొలి జాబితాను మొత్తం . 9,25,398 ఉన్నట్లు వెల్లడించింది ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార యాంత్రాంగంలో వివిధ దశలో శిక్షణ, సన్నాహక కార్యక్రమాలు చేపడుతుంది ఓటర్ల చైతన్యం తేల్చేందుకు కృషి చేస్తుంది. గత నెల సెప్టెంబర్ 19వ తేదీ వరకు దరఖాస్తు ఆహ్వానించగా చక్కటి స్పందన లభించింది. ఓటరు నమోదుకు భారీగా ఆసక్తి కనబరిచారు. గత జనవరిలో వెలువడిన జాబితాలో పోల్చితే జిల్లాలో ఓటర్ల సంఖ్య 3 8,838కు పెరిగింది. ఈ లెక్కన యువ ఓటర్ల సంఖ్య పెద్ద మొత్తంలో ఓటు నమోదు చేసుకున్నట్లు తేలింది. సిద్దిపేట జిల్లాలో మహిళలదే పైచేయి జిల్లాలో, 2011 జనగణన ప్రకారం జనాభా 10,12 లక్షలు పై ఉంటుందని అంచనాలు తాజాగా వెలువడిన తుది జాబితా ప్రకారం 9 లక్షల ఓటర్ల సంఖ్య ను అధిగమించడం జరిగింది. అందులో పురుషులు 4,57,178 , మహిళలు 4,68,140, ఇతరులు 80 మంది వాటితో పాటు ఎన్నారై 19, సర్వీస్ ఓటర్లు 1451,మంది ఉన్నారు జిల్లా అంతట మహిళలు పై చేయి సాధించారు పురుషులతో పోలిస్తే పదివేల 10,962 మంది అధికంగా ఉన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుఢ్యానికి దోహదం చేస్తాయి

- రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుఢ్యానికి ఎంతో దోహదం చేస్తాయని యువత క్రీడల్లో రాణించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా క్రీడ సామాగ్రిలు అందిస్తూ ప్రోత్సహిస్తోందని ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ పాండు గౌడ్ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం బారసా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తో కలిసి 16 గ్రామాలకు కేసీఆర్, క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ క్రీడల విషయంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారని ప్రతి గ్రామానికి అందించే క్రీడ కిట్లలో రూ.50వేలకు పైగా విలువైన సామగ్రి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, జగదేవపూర్ సహకార సంఘం వైస్ చైర్మన్ ఎర్రవల్లి బాలరాజు, ఎంపీటీసీ గోలి నరేందర్, సర్పంచులు భాస్కర్, నర్సింలు, ప్రసాద్,నాగరాజు, లక్ష్మీ రాములు గౌడ్, మాధవి రాజిరెడ్డి, గాయత్రి బాల్ నర్సయ్య, మంజుల శ్రీరాములు, మంజుల నర్సింలు, ఉప సర్పంచ్ ఆంజనేయులు,బిఆర్ఎస్ నాయకులు తుమ్మల కనకయ్య, నాగిరెడ్డి, పాములపర్తి కరుణాకర్, రామ్ రెడ్డి, మహేష్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది క్రీడాకారులు తదితరులున్నారు.

మల్లన్నను దర్శించుకున్న మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-కొమురవెల్లి: కొమురవెల్లి మల్లన్న ను రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్బంగా మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిమొక్కులు చెల్లించుకు న్నారు. ఆలయ ఏఈఓ అంజయ్య, పర్యవేక్షకులు చంద్రశేఖర్ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ ఆలయ సిబ్బంది ఆలయ అర్చకులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో డివిజన్ సాధిస్తాం

- కురుమ సంఘం మండల అధ్యక్షులు శెవల్ల రాజయ్య



నవతెలంగాణ-చేర్యాల

దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధిస్తామని కురుమ సంఘం చేర్యాల మండల అధ్యక్షులు శెవల్ల రాజయ్య అన్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలో చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షలు గురువారం 25వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో నాలుగు మండలాల కురుమ, గొల్ల కులస్తులు కూర్చున్నారు. వారికి జేఏసీ చైర్మన్ పరమేశ్వర్, కో చైర్మన్ ఆగం రెడ్డి కండువాలు కప్పి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్బంగా కురువ సంఘం నాయకులు మాట్లాడుతూ నాడు దున్నే వాడికే భూమి కావాలని వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసి నిజాం రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర చేర్యాల ప్రాంతానికే దక్కిందన్నారు. తాలూక, నియోజకవర్గ స్థాయిని కోల్పోయి ఎంతో నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో రెవెన్యూ డివిజన్ సాధన కోసం పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ దీక్షల్లో కురుమ సంఘం నాయకులు కౌన్సిలర్ చెవిటి లింగం, అందె అశోక్, ఆలేటి యాదగిరి,బియ్య రమేష్, చేటుకూరి కమలాకర్, జెల్ల శ్రీనివాస్, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి,సూర్న శ్రీకాంత్, కొల్పుల యాదగిరి, బండారి సిద్దయ్య, ఎగుర్ల ఎల్లయ్య, బండారి శ్రీశైలం, బియ్య సిద్దులు, కొల్పుల నర్సయ్య, కర్రె రాములు, బైతి మల్లయ్య, ఒగ్గు రవి కుమార్, బియ్య బాబు, నంగి కనకయ్య, శిగుళ్ల కొమురయ్య, తిగుళ్ల కనకయ్య, బియ్య అశోక్, మేక శ్రీనివాస్, చెవిటి ఐలయ్య, శిగుళ్ల యదయ్య, అల్లం రాజు, తొర్రి రాజు, బోల్లబోయిన రాజు, పెరబోయిన రాజు, బైతి ఎల్లం, చౌదరి అశోక్ తదితరులు కూర్చోగా వారికి సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగ రావు, వీరన్నపేట సర్పంచ్ కొండపాక భిక్షపతి, మల్లిగారి యాదగిరి, కందుకూరి సిద్దిలింగం, తడక లింగం, ఆకుల రమేష్ సంఘీభావం తెలిపారు.

కానిస్టేబుల్ అభ్యర్థిని సన్మానించిన సర్పంచ్



నవతెలంగాణ-తొగుట

పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఎదిలేదని సర్పంచ్ తోయేటి ఎల్లయ్య,మండల విద్యార్థి విభాగం అధ్య క్షులు నంట పరమేశ్వర్ రెడ్డి లు అన్నారు. గురువారం మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో కానిస్టేబుల్ ఫలితాలలో అర్హత సాధించిన ఉప్పరి నర్సింలును సర్పంచ్ తోయేటి ఎల్లయ్య, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు నంట పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదరికంలో పుట్టి కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం గొప్ప విషయమన్నారు. నర్సింలుని స్ఫూర్తిగా తీసుకోని గ్రామ యువత మరిన్ని విజయాలు సాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏఝ్య.కనకయ్య,వార్డ్ సభ్యులు మండల లింగం, అయ్యవారి పరమేష్,యూత్ నాయకులు నంట సతీష్ రెడ్డి,ఎండి.బాషుమియా, అయ్యవారి మల్లి కార్జున్,దుబ్బాక కుమార్,అయ్యవారి మహిపాల్, తోయేటి సాగర్,ఉప్పరి నరేందర్,మండల బాల రాజ్,ఉప్పరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు



నవతెలంగాణ-దుబ్బాక

సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రతిగడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి అన్నారు. కేసిఆర్ హయాంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ చీరలను, క్రీడా ప్రాంగణాలకు సంబంధించి కేసీఆర్ క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. జడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అస్క రవి,ఎంపీడీవో భాస్కర శర్మ,మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్, పలు గ్రామాల సర్పంచ్లు షేర్ల రచన, కుమ్మరెంకు కుమార్, కాస నాగభూషణం, అస్క శ్రీనివాస్, ఎంపీటీసీలు మంగళగిరి అంజమ్మ, పంచాయతీ కార్యదర్శులు, బిఆర్ఎస్ నాయకులు,పలువురు పాల్గొన్నారు.

పోరాటాల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



నవతెలంగాణ-మద్దూరు

పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. గురువారం మద్దూరు మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రజా పోరాటాల ద్వారానే పరిష్కారమవుతాయని అన్నారు. నాడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం రజాకార్లను ఎదిరించి పోరాటం చేసిన ఘనత సిపిఐ పార్టీకే దక్కిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ నిరంతరం చిత్తశుద్ధితో పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు ఈరి భూమయ్య, సిపిఐ డివిజన్ నాయకులు వలబోజు నరసింహ చారి, మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, తిగుల్ల కనకయ్య,గజ్జల సురేందర్, కొండయ్య, విజయ, కనకయ్య, నర్సింహులు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం సాధించిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన ధరావత్ తిరుపతి టిఎస్ ఎస్పిడిసిఎల్ జూనియర్ లైన్మెన్ ఉద్యోగ అభ్యర్థుల జాబితాలో ఉద్యోగం సాధించగా అపోలో వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ గురువారం విద్యార్థిని ఘనంగా సన్మానించారు. వృత్తి విద్య కోర్సులతో విద్యార్థులు త్వరగా ఉద్యోగాలు సాధించి జీవితం స్థిరపడడానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మమత, ప్రవీణ్, రాజేంద్రప్రసాద్, సుజాత, అఖిల అధ్యాపకేతర బృందం శేఖర్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కోసం గొర్లతో నిరసన తెలిపిన గొల్ల కురుమలు







నవతెలంగాణ-దౌల్తాబాద్

ప్రభుత్వం గొల్ల, కురుమలకు తీవ్ర అన్యాయం చేస్తుందని దౌల్తాబాద్ గొల్ల కురుమలు తమ గొర్రెలతో సహా రోడ్డు కెక్కారు. డీడీలు కట్టిన వారికి వెంటనే గొర్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ దౌల్తాబాద్ మండల కేంద్రంలో గురువారం శివాజీ చౌరస్తాలో గొల్ల కురుమలు గొర్రెలతో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. డీడీలు కట్టిన గొర్రెలు పంపిణీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గొర్రెల కొనుగోలు కోసం లబ్దిదారుని ఖాతాలో ప్రభుత్వం నేరుగా డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. గొల్ల కురుమల సంక్షేమంపై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమంటూ వారు హెచ్చరించారు. గొర్ల కాపరులకు సైతం పెన్షన్ చెల్లించాలంటూ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు పంపిణీ చేస్తామని తెలపడంతో ఆరు నెలల క్రితం 249 మంది డీడీలు కట్టినప్పటికీ నేటికీ గొర్రెలను పంపిణీ చేయలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు లేకుండా ప్రతి లబ్దిదారుడికి నేరుగా రూ.1.75 లక్షలు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్లు నిండిన గొర్రెల కాపరులకు ప్రభుత్వం రూ. 3 వేల పెన్షన్‌తోపాటు ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి రూ. 6 లక్షల ఇన్సూరెన్స్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. గొర్రెలు మేతకు తీసుకువెళ్లడానికి ప్రతి గ్రామంలో ప్రభుత్వం 20 ఎకరాల భూమి కొనుగోలు చేయడంతో పాటు గొర్రెల షెడ్లను నిర్మించి ఇవ్వాలన్నారు. గొల్ల కురుమలు రాస్తారోకోతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి రాకపోకలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. సుమారు రెండు గంటల పాటు నిర్వహించిన రాస్తారోకోతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. గొల్ల కురుమలు రాస్తారోకో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గొల్ల కురుమలకు నచ్చజెప్పి పరిస్థితిని అదుపుచేసి రాస్తారోకోను విరమింప చేశారు. కార్యక్రమంలో తుమ్మల గణేష్, కుర్మ గణేష్, పర్శరాములు, మల్లేష్, మహేష్, మహేష్, టింకూ, రమేష్, మధు, నరేశ్, రాములు, మల్లేష్, అశోక్, నవీన్, హన్మంతు, నరేశ్, బాల్ రాజు, స్వామి, సత్తవ్వ, పుష్ప, అంజవ్వ, వెంకటవ్వ, లక్ష్మి,శాంతవ్వ తదితరులున్నారు.

చలో కలెక్టరేట్‌కు వెళ్తున్న ఆశాల అరెస్ట్

నవతెలంగాణ -దుబ్బాక



దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్, రామక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఆశా వర్కర్లు తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట గత 11 రోజులుగా సమ్మె చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం సిద్దిపేటలోని కలెక్టరేట్ ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమైన పలువురు ఆశాలను దుబ్బాక పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శారద,ఆశాలు విజయ,నారం పోషవ్వ,బైండ్ల లత,లింగన్నపేట చంద్రకళ, లక్ష్మీ,సుజాత,మంజుల ఉన్నారు.ప్రభుత్వం తమపై నిర్బంధాలను మాని తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శారద డిమాండ్ చేశారు.

24 రోజుల సమ్మెతో అంగన్వాడీ ఉద్యోగులు సాధించిన ఘన విజయం

- దుబ్బాకలో అంగన్వాడీ ఉద్యోగుల విజయోత్సవ సభ





నవతెలంగాణ-దుబ్బాక

తమను ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించి కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలని కోరుతూ దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ ఉద్యోగులు గత 24 రోజులుగా ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్నారు.అనేక నిర్బంధాలు ఒత్తిడిల మధ్య జరిగిన ఈ సమ్మెలో అంగన్వాడి ఉద్యోగులు విజయం సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడీ యూనియన్ జేఏసీ నాయకత్వంతో చర్చలు జరిపారని, వారి సమస్యలు పరిష్కరించినందున గురువారం ఈ విజయోత్సవ సభను నిర్వహించడం జరిగిందని, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకోవడం జరిగిందని సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి జి.భాస్కర్ తెలిపారు. అధికారులు, ప్రభుత్వ బెదిరింపులకు భయపడకుండా అంగన్వాడి ఉద్యోగులు ఐక్యమత్యంతో పోరాడి విజయం సాధించారన్నారు. ఇందుకు సిఐటియు జిల్లా కమిటీ తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. వీరి సమ్మెకు సహకరించిన పత్రిక, ఎలక్ట్రానిక్ విలేకరులకు, మద్దతు తెలిపిన ప్రజా సంఘాలకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం నుంచి అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెలో సాధించిన ఫలితాలు సమ్మెలో ఉన్నప్పుడు మాట్లాడమనే ప్రభుత్వం దిగి వచ్చే విధంగా చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి యూనియన్ జిల్లా కోశాధికారి జి.పద్మ, సిఐటియు దుబ్బాక పట్టణ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, అంగన్వాడీ ఉద్యోగులు, ఆయాలు, సురేఖ, వసంత, దీనమ్మ, భూలక్ష్మి, స్వరూప, అనురాధ, కవిత, పుష్ప, దేవమ్మ, బాబాయ్, మాధవి, శ్యామల, విజయ, జ్యోతి, స్వప్న, ప్రేమలత, పాల్గొన్నారు.

ఎంపీ చొరవతో లర్నింగ్ లైసెన్సు, హెల్మెట్ల పంపిణీ





నవతెలంగాణ-మిరుదొడ్డి

యువతి యువకులు ప్రమాదాలకు గురికాకుండా ముందస్తుగా హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, సర్పంచ్ కిష్టయ్యలు అన్నారు.దుబ్బాక నియోజకవర్గంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సొంత ఖర్చుతో దుబ్బాక నియోజకవర్గంలో ఉన్న యువతీ యువకులకు లర్నింగ్ లైసెన్స్ ఇవ్వడం భాగంలో మిరుదొడ్డి మండల్ అల్వాల గ్రామానికి చెందిన 126 మంది యువతి యువకులకు లర్నింగ్ లైసెన్ , హెల్మెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు హైమద్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాద్ ఉప సర్పంచ్ దిలీప్ బీఆర్ఎస్ నాయకులు మల్లయ్య రాజయ్య జావిద్ నవీన్ ఉపేందర్ శ్రీనివాస్ నితిన్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-తొగుట

యువతీ, యువకులకు లర్నింగ్ లైసెన్స్,హెల్మెట్ పంపిణీ చేయడం గొప్ప విషయం అని సర్పంచ్ తోయేటి ఎల్లయ్య, మండల విద్యార్థి విభాగం అధ్య క్షులు నంట పరమేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గోవర్ధన గిరి గ్రామంలో మెదక్ యంపి కొత్త ప్రభాకర్ రెడ్డి అందజేస్తున్న ఉచిత లర్నింగ్ లైసెన్స్‌తో పాటు హెల్మెట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేక యువకులు అనేక ఇబ్బందులకు పడుతున్నారన్నారు. ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ అందించడం వల్ల వారిని ఏలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఉప సర్పంచ్ తుమ్మల ఇందిరమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్వ కనకయ్య, వార్డ్ సభ్యులు మండల లింగం, అయ్యవారి పరమేష్, యూత్ నాయకులు నంట సతీష్ రెడ్డి,ఎండి. బాషుమియా, అయ్యవారి మల్లి కార్జున్, దుబ్బాక కుమార్,అయ్యవారి మహిపాల్, తోయేటి సాగర్,ఉప్పరి నరేందర్,తుమ్మల సురేష్, తుమ్మల విజయ్,చంద్రశేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెలో దిగి వచ్చిన ప్రభుత్వం

- విజయోత్సవ సభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల్ స్వామి వెల్లడి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



అంగన్వాడిల సమ్మెతో దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పలు అంశాలు పరిశీలించి పరిష్కారం చేసిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి తెలిపారు. గురువారం అంగన్వాడీల విజయోత్సవ సభ జిల్లా కార్యదర్శి ఎం పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల మంది అంగన్వాడీ టీచర్ ఆయాలు గత 24 రోజులుగా సమ్మె నిర్వహించగా రెండు దఫాలుగా చర్చలు జరిపి పరిష్కారం చేస్తామని మంత్రులు హరీష్ రావు, సత్యవతి రాథోడ్ స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ప్రతి నెల 14వ తేదీన వేతనాలు ఇవ్వడం. సమ్మె కాలం వేతనాలు చెల్లించడంతో పలు సమస్యల పరిష్కారానికి మంత్రులు హామీ ఇచ్చారన్నారు. ఈ విజయోత్సవ సభలో సిద్దిపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

11 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలి

- పీఆర్టీయు మండల ప్రధాన కార్యదర్శి కుకునూరి శేఖర్

నవతెలంగాణ-జగదేవపూర్



సీఎం కేసీఆర్ ఐదు శాతం మధ్యంతర భృతిని ప్రకటించడం చాలా బాధాకరమని పీఆర్టీయు జగదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి కుకునూరి శేఖర్ అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కనీసం 11 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సెకండరీ గ్రేడ్ , పండిత్, పీఈటీ ఉపాధ్యాయులకు పదోన్నతులతో కూడిన బదిలీలను నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం గ్యారంటీ

- జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో ఎన్ని గ్యారెంటీలు ఇచ్చినా మూడవ సారి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం మాత్రం గ్యారెంటీ అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలో గురువారం చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూలిమిట్ట మండలాలకు చెందిన మహిళలకు బతుకమ్మ చీరలు, లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మహిళల ఆత్మ గౌరవం పెరిగిందని తెలిపారు. బతుకమ్మ చీరలు, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీకలని, కాని రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు కనిపించడం లేదని మండిపడ్డారు. కేటీఆర్‌ను సీఎం చేయాలని సీఎం కేసిఆర్ ప్రధాని నరేంద్ర మోడీని కలిశారని ప్రధాని చెప్పడం అజ్ఞానపు మాటలకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ఎన్ని గ్యారెంటీలు ఇచ్చిన రాష్ట్రంలో మూడవసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఉద్యమ ద్రోహి అని, ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని, సుప్రీం కోర్టు తీర్పుతో ఆంధ్ర పక్షపాతైన రేవంత్ రెడ్డి జైలుకు వెళ్ళడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ఎంపీపీలు కరుణాకర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, తలారి కీర్తన, ఏఎంసి చైర్మన్ వైస్ చైర్మన్ సుంకరి మల్లేశం,పుర్మ వెంకట్ రెడ్డి, కొమురవెల్లి జెడ్పిటిసి సిలువేరు సిద్ధప్ప, చేర్యాల వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గూడూరు బాలరాజు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు, గర్వించేలా చదువుకొని జీవితంలో స్థిరపడాలి



నవతెలంగాణ-కొమురవెల్లి

తల్లిదండ్రులు సమాజం గర్వించేలా ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో స్థిరపడాలని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. గురువారం కొమురవెల్లి కమాన్ రాజీవ్ రహదారి వద్ద రూ.3.56 కోట్లతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కోసం నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని బాలికలు చదువుతో పాటు తల్లిదండ్రులు చేసే పనుల్లో చేదోడు వాదోడుగా ఉండాలని సూచించారు . కష్టపడి చదివి సమాజంలో ఉన్నతమైన జీవితాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సార్ల లత కిష్టయ్య, ఎంపీపీ తలారి కీర్తన కిషన్, జడ్పిటిసి సిలువేరు సిద్ధప్ప, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డి, సర్పంచ్ లు పచ్చిమడ్ల స్వామి గౌడ్, భీమనపల్లి కరుణాకర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షపతి, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేష్, కేజీబీవీ ఎస్ ఓ పాక నీరజ, నాయకులు మైనాలా పరుశరాములు, కేజీబీవీ సిబ్బంది పలు గ్రామాల బి ఆర్ ఎస్ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు

సీపీఐ మద్దూరు మండల కార్యదర్శిగా జంగిలి యాదగిరి

నవతెలంగాణ-మద్దూరు



సిపిఐ మద్దూరు మండల కార్యదర్శిగా మర్మముల గ్రామ శివారు బంజర గ్రామానికి చెందిన జంగిలి యాదగిరిని నియమించినట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. తమ ఎన్నికకు కృషి చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, కార్యవర్గ సభ్యులు అందే అశోక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

యువత ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి

నవతెలంగాణ-జగదేవపూర్



రాష్ట్ర పోలీస్ శాఖ విడుదల చేసిన ఫలితాల్లో మంచి ప్రతిభ కనపరిచి ఉద్యోగాన్ని సాధించిన జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన గడ్డం నవీన్ తండ్రి పోచయ్య ను జగదేవపూర్ మండల సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రచర్ల నరేష్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ యువకులు నవీన్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్,స్థానిక ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి,మండల కో ఆప్షన్ ఎక్బాల్,ఉప సర్పంచ్ బింగి మల్లేశం, బిఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు, మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్,వార్డు సభ్యులు బుద్ధ సత్యం, మహేష్, గణేష్,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు పాండవుల ప్రశాంత్,బాలకిషన్, వెంకటేష్, నాగరాజు, ఆలీ, పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో గ్రామాల్లో కనీస వసతుల కల్పన



నవతెలంగాణ-కొండపాక

తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి అన్నారు. కొండపాక మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీల పురం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య, అనంతుల ప్రశాంత్‌లతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో గ్రామాలు సస్యశ్యామలంగా తయారయ్యాయన్నారు. పట్టణాలకు దీటుగా గ్రామాలను అభివృద్ధి చేయడంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. కనీస వసతుల కల్పనతో ప్రజల ఇబ్బందులు తొలగాయన్నారు. తాగునీరు సాగునీరు అందించి ప్రజల కష్టాలను తీర్చారన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. బొబ్బాయి పల్లి, బందారం, రాంపల్లి, గిరాయిపల్లి దమ్మకపల్లి, దర్గా, దుద్దెడ తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోలాసాధ్గుణ రవీందర్, ఎంపీటీసీ సభ్యులు ఆంజనేయులు ఆయా గ్రామాల సర్పంచులు చిట్టి మాధురి సంజీవరెడ్డి, నీల మల్లేశం, మహదేవ్, శ్రీనివాస్ నాయకులు సురేందర్ రెడ్డి, రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు .

గ్రామ యువతకు ఆదర్శం ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామానికి చెందిన కండ్లకోయ ప్రవీణ్ కుమార్ ఇటీవల పోలీస్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత పొంది ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పర్శరాములుతో కలిసి దుబ్బాక జెడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి , ఎంపీటీసీ రామవరం మాధవి చంద్ర శేఖర్ రెడ్డి ప్రవీణ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు కుటుంబం నుంచి పోలీస్ ఉద్యోగం సాధించడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం ప్రకటికంచిన నోటిఫికేషన్లో ఉద్యోగం రావాలని పట్టుదలతో కృషి ప్రవీణ్‌కు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని యువత ప్రవీణ్ ని ఆదర్శంగా తీసుకుని ఉద్యోగాలు పొందాలని సర్పంచ్ , జెడ్పీటీసీ, ఎంపీటీసీ లు సూచించారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ తనకు ఉద్యోగం రావడానికి తన తల్లిదండ్రుల శ్రమ దాగి ఉందన్నారు . అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ స్వామి, ఉప సర్పంచ్ మీస మల్లేశం , బాబాయ్ వెంకటేశం, బాలయ్య , యాదగిరి ,శ్రీనివాస్, కోటి విజయ భాస్కర్ ,మహేందర్ తదితరులున్నారు.

అంబేద్కర్, గాంధీ విగ్రహాలు ప్రారంభించిన ఎంపీ కొత్త

సతెలంగాణ-దౌల్తాబాద్



మండల పరిధిలోని హైమద్ నగర్, ముబారస్ పూర్, మల్లేశం పల్లి గ్రామాలలో పర్యటించిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి. అనంతరం మల్లేశం పల్లి శౌరిపూర్ చౌరస్తాలో అంబేద్కర్ మహాత్మా గాంధీ, తెలంగాణ తల్లి, బీసీ భవనాన్ని ప్రారంభించారు, అదే మాదిరిగా లైసెన్స్ పత్రాలను హెల్మెట్లను అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గాంధీ కన్న కలలు సహకారం చేయడంలో తెలంగాణ ప్రభుత్వం ముందు వరసలో ఉన్నదన్నారు. మరోసారి కెసిఆర్ ప్రభుత్వం వచ్చేలాగా కార్యకర్తలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి భార్య సుజాత, ఎంపీపీ గంగాధరి సంధ్య మాజీ ఎంపీపీ దార వరలక్ష్మి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ ఎంపీటీసీలు తిరుపతి దేవేందర్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి



నవతెలంగాణ-మిరుదొడ్డి

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఎంపీపీ సాయిలు అన్నారు. యువత క్రీడల్లో నైపుణ్యాన్ని చాటుకోవాలని సూచించారు. మిరుదొడ్డి మండల పరిషత్ కార్యాలయంలో 16 గ్రామపంచాయతీలకు ప్రభుత్వం అందించిన క్రీడా సామాగ్రిని ఎంపీపీ సాయిలు పంపిణీ చేశారు. గ్రామాల్లోని యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రీడా ప్రాంగణాల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఎంతగానో మేలు చేకూరిందని తెలిపారు. క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన గ్రామాలకు సుమారు 23 రకాల క్రీడా సామాగ్రిని ప్రభుత్వం ఉచితంగా అందించడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, సిద్ది భారతి భూపతి గౌడ్ హైమద్ జెడ్పిటిసి లక్ష్మీ లింగం ప్రతాప్ అంజిరెడ్డి మల్లయ్య ఎంపీడీవో రాజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు పలువురు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-నంగునూరు

మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో మండలం లోని గట్ల మల్యాల గ్రామానికి చెందిన పలువురు నాయకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్ర అయిల్ పామ్ రైతు సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి నేతృత్వంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి వంటేరు జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగుల మైసయ్య, ప్రదీప్, శ్రీనివాస్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి హరీష్ రావు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించడం తెలంగాణ సాంప్రదాయం

నవతెలంగాణ-రాయపోల్



తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకొని తెలంగాణ సాంప్రదాయాలను కాపాడుకుంటూ మహిళను గౌరవించుకోవాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని రాయపోల్ ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం, కొత్తపల్లి గ్రామాలలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇలాంటి వినూత్న కార్యక్రమాలు సీఎం కేసీఆర్ అనేకం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, పంచాయతీ కార్య దర్శి శివకుమార్, ఏవో ఏ నరసింహులు పాల్గొన్నారు.

బాల బ్రహ్మచారిని సన్మానించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-కొండపాక : కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బూర్గోజు బాల బ్రహ్మచారిని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తో పాటు పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు గురువారం సత్కరించారు. బాల బ్రహ్మం కు ఐరావత జాతీయ పురస్కారం, జ్యోతిర్వాస్తు విద్వాన్ బిరుదు, స్వర్ణ నంది అవార్డు వచ్చినందుకు కొండపాకలో శాలువాతో సత్కరించారు. డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య, ఎంపిటిసిల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, నాయకులు నర్రా జైపాల్ రెడ్డి తదితరులు సత్కరించారు.

మహిళా చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణ కేంద్రంలోని ప్రతిభ డిగ్రీ కళాశాలలో గురువారం బాలికలు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి అడిషనల్ డీసీపీ, శాంతి భద్రతలు, లా అండ్ ఆర్డర్ ఎస్. మల్లారెడ్డి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సీఐ పి. సత్యనారాయణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ బర్రె అమరేందర్ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ దుర్గ, మహిళా సపోర్టు సెంటర్ కౌన్సిలర్ వసంత, స్వరూప, హుస్నాబాద్ డివిజన్ సి టీం సైదయ్య, కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

40 మంది ఎస్సీ స్టడీ సర్కిల్ అభ్యర్థులకు కానిస్టేబుల్ ఉద్యోగాలు



నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాల్లో స్థానిక టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన 40 మంది అభ్యర్థులకు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించినట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకొని, కష్టపడి చదవాలన్నారు. సమయం వృధా చేయకుండా, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కుమార్, స్టడీ సర్కిల్ సిబ్బంది మహేందర్, సుధాకర్, సౌఖ్య, మల్లేశం, స్వామి, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన తాళ్లపల్లి ఎల్లవ్వ అనారోగ్యంతో గురువారం మరణించింది. పేద కుటుంబానికి చెందిన ఎల్లమ్మ మరణం గురించి తెలుసుకున్న సర్పంచ్ చెప్పట నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ రమేష్, వార్డు మెంబర్లు కలిసి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఎమ్మెల్సీ పల్లాను కలిసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లింగయ్య

నవతెలంగాణ-చేర్యాల : పట్టభద్రుల ఎమ్మెల్సీరైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని చేర్యాల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె. లింగయ్య గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని గత 25 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని, చేర్యాల ప్రాంతం పూర్వ వైభవ పరిస్థితులు, నేడు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్సీకి వివరించినట్లు డాక్టర్ లింగయ్య తెలిపారు. ఈ విషయంలో ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

ఘనంగా కాకా జయంతి వేడుకలు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ పార్లమెంటు సభ్యులు వెంకటస్వామి జయంతి వేడుకలను గురువారం హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి మాట్లాడుతూ కాకా అంటే కరీంనగర్ పెద్దపెల్లి ముద్దుబిడ్డ వెంకటస్వామి పేరు తెలియని వారు లేరన్నారు. ఆయన ఆశయ సాధన కోసం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బంక చందు కాంగ్రెస్ నాయకులు ఏండి హసన్ మడప యాదవ రెడ్డి ,వెన్న రాజు, పోతుగంటి బాలయ్య, బూరుగు కృష్ణస్వామి, బికే నాయక్, ఎదునూరి సుధాకర్, బూరుగు సతీష్, రాధక్క ,బందేల హరీష్ బాబు, తిరుపతి, రంజిత్ కుమార్, వేల్పుల సంపత్, పంపరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

11 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలి

నవ తెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ కేవలం ఐదు శాతం మధ్యంతర భృతిని ప్రకటించడం చాలా బాధాకరమని పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి తిగుళ్ల లింగం గౌడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కనీసం 11 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులకు రిలీవర్ వస్తేనే నూతన పాఠశాలలో చేరాలని నిబంధన ఉండడంతో సెకండరీ గ్రేడ్ , పండిత్, పీఈటీ ఉపాధ్యాయులకు పదోన్నతులతో కూడిన బదిలీలను నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మంత్రి గన్‌మెన్ కూతురు అనారోగ్యంతో మృతి



నవ తెలంగాణ- గజ్వేల్ : మంత్రి తన్నీరు హరీష్ రావు గన్ మెన్ జగన్ కూతురు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. గురువారం ఈ విషయం తెలుసుకొని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న. రాజమౌళి గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్స్ అల్వాల బాలేష్, రహీమ్, పంబాల అర్చన శివ కుమార్, మామిడి విద్యారాణి శ్రీధర్, బొగ్గుల చందు, కో ఆప్షన్ గంగిశెట్టి రాజు, ఇస్మాయిల్, నాయకులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు



నవ తెలంగాణ-సిద్దిపేట

చిన్నకోడూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి గణేష్, మైలారం గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ శ్రావణ్ రెడ్డి, నంగునూర్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డిలు గురువారం మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధి మెచ్చుకొనేల చేసుకున్నామని, అన్నింటా అభివృద్ధి చేసుకొని దేశ స్థాయి లో ఆదర్శంగా నిలిచామని చెప్పారు. ప్రతిపక్షాలు సైతం సిద్దిపేట అభివృద్ధి బాగుందంటున్నారు కానీ, అభివృద్ధి కాలేదనే మాట అనడం లేదన్నారు. మన అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. సిద్దిపేట అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచి అభివృద్ధి సముదాయం సిద్దిపేట అనేల డెవలప్ మెంట్ హబ్‌గా చేసుకున్నామని, అభివృద్ధి చూసి ఓర్వలేని వాళ్లకు మన ఓటుతో బుద్ధి చెపుదామన్నారు.

చిన్నకోడూర్ మండల కాంగ్రెస్ పార్టీకి షాక్

చిన్నకొడూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి గణేష్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అతనితో పాటు తన అనుచరులు కట్క్యారి శ్రీనివాస్, బాలకృష్ణ, నరాల కృష్ణ, బాబు, లక్ష్మన్ , కనకయ్య తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా నంగునూర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాగుల మైసయ, శ్రీనివాస్‌లు, చిన్నకోడూర్ మండలం మైలారం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ (అమెరికా) అన్నాడి శ్రావణ్ రెడ్డి, ఉపేందర్ ముదిరాజ్ , లింగం ముదిరాజ్, అంజి తదితరులు చేరారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ సలహాదారు చందు, సోహెల్, రాకేష్ , ఆకాష్ తదితరులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో అయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ













నవ తెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో ఘనంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రములో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రతియేటా బతుకమ్మ చీరలను కానుకగా అందిస్తుందని 23వ వార్డ్ కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ అన్నారు. రాష్ట్ర మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్మన్ కడవేరుగు మంజుల-రాజనర్సు సూచనల మేరకు బతుకమ్మ చీరలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు సూర్య, నాయకం కరుణాకర్, పబ్బోజి దయాకర్, వార్డ్ ఆఫీసర్ రవి , ఆర్‌పి లావణ్య, వార్డు ప్రజలు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం పరిధిలోని మునిగడప గ్రామంలో ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం మహిళలకు చీరలను స్థానిక సర్పంచ్ బాలలక్ష్మి ఐలయ్యతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత దసరా, బతుకమ్మ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి మహిళ కళ్ళల్లో ఆనందాన్ని నింపడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన విధానమన్నారు. మహిళా సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహిళలు తదితరులున్నారు.

నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో ఆడపడుచులకు సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్ రెడ్డి తో కలిసి బతుకమ్మ చీరెలను మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపడుచులకు ముందస్తుగా బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ఎంపీటీసీ ఆనందం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ అహ్మద్, నిజామోద్దీన్, ప్రభాకర్, ఎల్లయ్య, రామగౌడ్ బిక్షపతి, లింగం, పాల్గొన్నారు..

మున్సిపల్ పరిదిలో..

తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాన్ని సీఎం కేసీఆర్ గౌరవిస్తూ బతుకమ్మ పండుగ చీరలు పంపిణీ చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని.1,8,9,10, 12,20 వార్డుల్లో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, గోపాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్, రహీం, బొగ్గుల చందు, మామిడి విద్యారాణి శ్రీధర్, కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, ఇస్మాయిల్, నాయకులు, వార్డ్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

ఆడ పడచుల ఔన్న త్యానికి బతుకమ్మ పండగ ప్రతీక అని అన్ని వర్గాల మహిళలు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ బతుకమ్మ పండుగ కానుకగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని రాష్ట్ర ఎఫ్ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతా పరెడ్డి అన్నారు. గురువారం మర్కుక్ మండలం పాములపర్తి శివారు వెంకటపూర్ గ్రామాలలో మహిళలకు ఎంపీపీ పాండు గౌడ్ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం బీఆర్ఎస్ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డితో కలిసి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య, సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు, నాయకులు పిట్ల సత్యనారాయణ, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పాములపర్తి కరుణాకర్, నాగిరెడ్డి, గ్రామ అంగన్వాడి ఉపాధ్యాయురాలు గ్రామమహిళలు తదితరులున్నారు.

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు దసరా పండుగ సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం హుస్నాబాద్‌లోని శివాజీ నగర్, గోదాం గడ్డలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొజు రమా రవీందర్ కౌన్సిలర్ , ఐలేని శంకర్ రెడ్డి,యండి అయూబ్ కోఆప్షన్ సభ్యులు, వార్డ్ ఆఫీసర్లు, మెట్మ ఆర్పీలు వార్డు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల్లో తెలంగాణ నెంబర్‌వన్



నవతెలంగాణ-మర్కుక్

దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో కొనసాగుతున్నట్లు ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎంపీపీ పాండు గౌడ్ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం ,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి ,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్ అయా గ్రామా సర్పంచు ఎంపీటీసీల కోఆప్షన్ సభ్యురాలు లక్కాకుల సాహేరా నరేష్‌తో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో జరుగుతుందని గత ప్రభుత్వాల పాలనలలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేవన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భాస్కర్, నర్సింలు,అశోక్, భాగ్య బిక్షపతి, ప్రసన్నా సుధాకర్ రెడ్డి,గాయత్రి బాల్ నర్సయ్య, గడ్డం ప్రసాద్, నాగరాజు,మంజుల నర్సింలు, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబు, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, ఉప సర్పంచులు ఆంజనేయులు, కనకయ్య, అప్సర్, ఆయా గ్రామ బీఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు ఎర్రవల్లి వెంకట్ రెడ్డి, మహేష్, బీఆర్ఎస్ నాయకులు కర్కపట్ల మాజీ సర్పంచ్ సుగుణాకర్ రెడ్డి, పిట్ల సత్యనారాయణ, తుమ్మల కనకయ్య,ఎర్రవల్లి సుధాకర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,వనం సంతోష్, అంజిరెడ్డి, కృష్ణ, కర్ణాకర్, నాగిరెడ్డి, బాలకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు , తదితరులున్నారు.

యూనియన్ బ్యాంక్ సేవలు అభినందనీయం



108 ఫెటల్ డాప్లర్ పంపిణీ చేసిన మంత్రి

నవ తెలంగాణ-సిద్దిపేట : ప్రభుత్వ ఆసుపత్రులకు 108 ఫెటల్ డాప్లర్‌లు అందించిన యూనియన్ బ్యాంక్ సేవలు అభినందనీయమని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. గురువారం 1000 పడకల ఆసుపత్రిలో ఫెటల్ డాప్లర్‌లను మంత్రి పంపిణీ చేశారు. యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజ ర్ వికాస్ మాట్లా డుతూ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో అనేక రకాల సేవా కార్యక్ర మాలు చేస్తున్నా మన్నా రు. ఈ కార్యక్రమంలో జెడ్ పి చైర్ పర్సన్ రోజా శర్మ, ఆడిషినల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, జిల్లా వైద్య ఆదికారి కాశినాథ్, ఆసుపత్రి ప్రిన్సిపాల్ విమాల థామస్, వైస్ రీజినల్ మేనేజర్ రాఘవ, చీఫ్ మేనేజర్ ప్రదీప్ సింగ్, సిబ్బంది భరత్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి జన్మ దిన వేడుకలు

నవతెలంగాణ-నంగునూరు

మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్వీట్లు, పండ్లు, ఫలాలను అందించారు. రక్తదాన శిబిరాన్ని చేపట్టారు. మండలానికి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, అధికారులు, స్నేహితులు, పాల్గొన్నారు.